జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 258 విశాఖపట్నం | గురువారం 18 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00

## శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం పూర్ణాహుతితో ముగింపులో పాల్గొన్న జగన్



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ : దేవాదయ ధర్మదాయ శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి.శ్రీ మహాలక్ష్మి యజ్ఞం. కార్యక్రమానికి చివరి రోజున పూర్ణాహుతితో ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన సీఎం జగన్.విజయవాడ.ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న అష్టోత్తర శత కుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ మహాలక్ష్మి యజ్ఞం మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైయస్.జగన్. సీఎం వైయస్.జగన్‌కు శేష వస్త్రం అందజేసి.. వేదాశీర్వచనాలతో స్వాగతం పలికిన వేదపండితులు, ఉపముఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ,దేవాదాయశాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ..అభిషేక మండపంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పట్టుచీర సమర్పించిన సీఎం వైయస్.జగన్..అఖండ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పీఠాధిపతులు.పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి దంపతులు, పలువురు మంత్రులు, బొత్స సత్యనారాయణ . జోగి రమేష్.. తానేటి వనిత.. ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు.. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.. విజయవాడ నగర్ భాగ్యలక్ష్మి ఇతర ప్రజా ప్రతినిధులు. వివిధా కార్పొరేషన్ చైర్మన్లు. కార్పొరేటర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఎపి, తెలంగాణా మధ్య..
# గోదావరి లడాయి..



అమరావతి, : కృష్ణా జలాల పంపిణీపై ఏపీ, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదం జటిలమవుతున్న నేప థ్యంలో ఇంతకాలం గుంభనంగా ఉన్న గోదావరి నీటి పంప కాలపై కూడా రెండు రాష్ట్రాల మధ్య తీవ్రస్థాయి విభేదాలు నెలకొంటు-న్నాయి. రోజుకు రెండు టీ-ఎంసీల గోదావరి జలా లను తరలించేందుకు వీలుగా కాళేశ్వరంకు చట్ట విరుద్ధంగా అనుమతులిచ్చారని ఎప్పటి నుంచో వాదిస్తున్న ఏపీ ఇపుడు మూడో టీ-ఎంసీకి తెలంగాణ డీపీఆర్ అందించటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. గోదావరిలో నీటి వాటాలు తేల్చకుండా తెలంగాణలో కొత్త ప్రాజెక్టులకు అనుమతులివ్వ వద్దని కేంద్ర జలశక్తి కార్యదర్శి పంకజ్ కుమార్‌కు ఏపీ జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ రాసిన తాజా లేఖ రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న గోదావరి జల వివాదాన్ని మరింత సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో గోదా వరి జలాలపై ఏపీకి ఉన్న హక్కులను రక్షించుకునే విషయం లో రాజీలేని ధోరణితో వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర జలశక్తి సంఘం (సీడబ్ల్యుసి), కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డులు నీటి పంపిణీ విషయంలో జోక్యం చేసుకుంటు-న్నప్పటికీ అనేక సమస్యలు పరిష్కారం కాకుండానే మిగిలిపోతున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం రెండు రాష్ట్రాలకు గోదావరి జలా లను పునఃపంపిణీ చేయాల్సి ఉండగా ఆ ప్రక్రియ ఇంతవరకు ప్రారంభం కాలేదు. గోదావరి ట్రిబ్యునల్ ఏర్పాటు-చేయటం తో పాటు- రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపుల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని ఏపీ డిమాండ్ చేస్తోం ది. రెండు రాష్ట్రాలు ప్రతిపాదనలు పంపితే అంతర్ రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం ప్రకారం ట్రిబ్యునల్ ఏర్పాటు-చేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ చెబుతున్నా ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. గోదావరిలో నీటి లభ్యత 75 శాతం కన్నా అధికంగా ఉన్న అన్ని సమయా ల్లో వాటిపై పూర్తి హక్కులను దిగువ రాష్ట్రాలకే ఇవ్వాలని ఏపీ వాదిస్తోంది. అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాలను పరిష్క రించే క్రమంలో బచావత్ -ట్రైబ్యునల్ కూడా గతంలో ఇదే విషయాన్ని స్పష్టం చేసిన విషయాన్ని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. 2014 తరువాత..అంటే రాష్ట్ర పునర్విభజన అనంతరం రెండు రాష్ట్రాల్లో పూర్తయిన ప్రాజెక్టులతో పాటు- నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకుని నీటి పంపిణీ చేయాలని ఏపీ వాదిస్తోంది. (మిగతా 2లో..)

## జస్విందర్‌తో లింకు ఉన్న
## 100 ప్రదేశాల్లో ఎన్ఐఏ సోదాలు..




న్యూఢిల్లీ: నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఇవాళ సుమారు వంద ప్రదేశాల్లో సోదాలు చేపట్టింది. నిషేధిత వేర్పాటువాద గ్రూపు సిక్స్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జే) సభ్యుడు జస్విందర్ సింగ్ ముల్తానీకి లింకు ఉన్న ప్రదేశాల్లో ఎన్ఐఏ తనిఖీలు చేస్తోంది. దాదాపు ఆరు రాష్ట్రాల్లో ఆ సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్, పంజాబ్, రాజస్తాన్, యూపీ, మధ్యప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.చండీఘడ్‌లో గత ఏడాది మోడల్ బురెయిల్ జైలు వద్ద బాంబు పెట్టిన కేసులో జస్విందర్ సింగ్ ముల్తానీ అనుమానితుడు. లుథియానా కోర్టు పేలుడు ఘటనలో మాస్టర్‌మైండ్ అయిన అతన్ని 2021లో జర్మనీలో అరెస్టు చేశారు. టెర్రర్, నార్కోటిక్స్, స్మగ్లింగ్, గ్యాంగ్‌స్టర్ కేసుల్లో భాగంగా ఇవాళ ఎన్ఐఏ సోదాలు చేస్తోంది. విదేశాల్లో ఉంటున్న గ్యాంగ్‌స్టర్లు.. ఖలిస్తానీ గ్రూపులకు ఫండింగ్ చేస్తూ ఉగ్రకార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు ఆరోపిస్తున్నారు.ఎన్ఐఏకు చెందిన సుమారు 200 రెడ్ టీమ్ సభ్యులు సోదాల్లో పాల్గొంటున్నారు. ఎస్ఎఫ్‌జే వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నుకు సన్నిహితుడి జస్విందర్. రైతు నేత బల్బీర్ సింగ్ రాజేవాల్‌ను సింగూ బోర్డర్ వద్ద చంపాలని జస్విందర్ ప్లాన్ చేశాడు.

## పేదల ఇళ్ల స్థలాలకు.. సుప్రీం గ్రీన్ సిగల్



అమరావతి : ఆర్ జోన్‌లో పేదలకు పట్టాలు ఇచ్చేందుకు గ్రీన్ సిగల్ సుప్రీం కోర్టు గ్రీన్ సిగల్ ఇచ్చింది. బుధవారం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ కె ఎం. జోసెఫ్ , జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉందని బెంచ్ తీర్పు సందర్భంగా పేర్కొంది. చట్టం ప్రకారమే ఐదు శాతం ఈడబ్ల్యూఎస్‌కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అయితే కేసు తుది ఉత్తర్వులకు లోబడే ఇళ్ల పట్టాలపై హక్కులుంటాయని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.




## కర్ణాటక కొత్త సీఎంగా సిద్ధరామయ్య..
## రెండేళ్ల తర్వాత డీకేకు ఛాన్స్ !



న్యూఢిల్లీ: కర్ణాటక సీఎం విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభనపై కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యను హై కమాండ్ నిర్ణయించినట్లు కొన్ని వర్గాల ద్వారా వెల్లడైంది. సీఎం పోస్టు కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీపడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. సీఎం ఎన్నిక విషయంలో జాప్యం చేస్తోంది. ఇవాళ కూడా సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు ఢిల్లీలోని కాంగ్రెస్ సీనియర్ నేతల్ని కలిశారు.కొన్ని వర్గాల ప్రకారం.. డీకే శివకుమార్ ఎటువంటి పోస్టును ఆశించడం లేదని తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పదవిని చేపట్టేందుకు డీకే సిద్ధంగా లేరని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. క్యాబినెట్‌లో ఏ స్థానాన్ని ఆయన ఆశించడం లేదని కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. కొన్ని వర్గాలు మాత్రం డీకే.. డిప్యూటీ సీఎం పదవిని తీసుకునే ఛాన్సు ఉన్నట్లు పేర్కొంటున్నాయి. అయితే సీఎం సిద్ధరామయ్యే అన్న విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.నేడు మధ్యాహ్నం 3.30 నిమిషాలకు కొత్త సీఎంగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయి. డీకే శివతో సోనియా గాంధీ ఫోన్‌లో మాట్లాడారు. రెండేళ్ల తర్వాత సీఎం బాధ్యతలను డీకే శివకుమార్‌కు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. పవర్ షేరింగ్ గురించి సోనియా, రాహుల్‌తో డీకే మాట్లాడినట్లు స్పష్టమవుతోంది. 224 స్థానాలు ఉన్న కర్ణాటక అసెంబ్లీలో.. కాంగ్రెస్ పార్టీ 135 సీట్లు గెలుచుకున్నది. మే 13న వెలుబడిన ఫలితాల్లో బీజేపీ 66, జేడీఎస్ 19 స్థానాలను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ ప్రముఖులు పొంగులేటి ముఖ్య అనుచరుడు శ్రీ తాంద్ర తిరుమలరావు జ్యోతి గార్ల పెళ్లిరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని మతిస్థిమి తం కోల్పోయిన వారికి వృద్ధులకు వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం నిర్వహిం చారు వారి కుటుంబీకులు.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాంద్ర హరికృష్ణ ఓజస్వి కంభంపాటి సురేష్ బాహటం శ్రీనివాసరాజు మరియు ఎర్రగుంట లక్ష్మీ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న తాంద్ర తిరుమలరావు జ్యోతి గార్లకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబీకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శుభకార్యాన్ని పుణ్యకార్యంగా మలచండి మీ ఇంట్లో ఏ కార్యక్రమం జరిగిన ఆహారం వృధా కాకుండా అనాధలకు అన్నదానం నిర్వహించండి 7702649709 ఆర్కె ఫౌండేషన్ రెస్క్యూ టీం.

## జిల్లా కలెక్టర్ ని కలసి సత్కరించిన ఎన్జీవో సభ్యులు



శ్రీకాకుళం కలెక్టరేట్ :ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి బాటలో నిలిపి, రెడ్ క్రాస్ సమస్త ద్వారా చేసిన విశిష్ట సేవలకు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీరు చేతుల మీదుగా బంగారు పతాకాన్ని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అందుకున్న విషయం విదితమే. ఈ రోజు పలు ఎన్జీవో సభ్యులు కలెక్టర్ ని గౌరవంగా కలసి పుష్పగుచ్చం, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. డా. మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లా సేవలను, రాష్ట్ర స్థాయిలో వినిపించటం ఆనందంగా ఉందని, మీ సేవలు ఇలాగే కొనసాగాలని, మీ సహాయ సహకారాలు మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. మంత్రి వెంకటస్వామి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ డా టి మణికంఠ రావు, శ్రీ శ్రీ ఫౌండేషన్ చైర్మన్ చిందు శ్రీకాంత్, కేరీర్ ఫెయిర్ డైరెక్టర్ సాయిబాబా, ఆపద్బాంధవ ఫౌండేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, నంది. ఉమాశంకర్, కిలారి వెంకటరమణ, జిల్ ఫౌండేషన్ సాయి, వాండ్రంగి. లక్ష్మి ప్రియాంక, సామాజిక కార్యకర్త చిన్నారి ఉర్లం ట్వింకిల్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అరెస్ట్..



ఆళ్లగడ్డ: ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి, తెదేపా నేత భూమా అఖిలప్రియను పోలీసులు అరెస్ట్ చేశారు. 307 సెక్షన్ కింద ఆళ్లగడ్డలో ఆమెను అరెస్ట్ చేసి పాణ్యం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం నంద్యాల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా లోకేశ్‌కు స్వాగతం పలికేందుకు అఖిలప్రియ, తెదేపా నేత ఎ.వి.సుబ్బారెడ్డి వర్గాలు కొత్తపల్లి గ్రామం దగ్గర భారీ ఎత్తున ఏర్పాట్లు చేశాయి..ఇరువర్గాల మధ్య కొంతకాలంగా వర్గపోరు, విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అఖిలప్రియ వర్గీయుడు ఎ.వి.సుబ్బారెడ్డిని కొట్టడంతో ఆయన ముక్కు నుంచి రక్త కారింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ తర్వాత అక్కడే ఉన్న అఖిలప్రియ, ఇతర నాయకులు, పోలీసు అధికారులు క్షణాల్లో జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో వివాదం అప్పటికి సద్దుమణిగింది. ఈ ఘటన నేపథ్యంలోనే అఖిలప్రియను పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది..

## మీ సమస్య మా పరిష్కారం పంచాయతీ బాట



రైల్వే కోడూరు ప్రజాపాలన ప్రతినిధి: : అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంలోని ముక్క వారి పల్లి లో నివసిస్తున్న ముక్కారూపానంద రెడ్డి నూతన అధ్యాయానికి నాంది పలికారు ఇప్పటికే ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ స్థాపించి రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఉన్న ఎన్నో గ్రామాలకు సంబంధించి గుడి మసీదు చర్చిలకి సంస్థ ద్వారా భారీగా విరాళాలు ప్రకటించటం మరియు అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకి ఆర్థిక సహాయం చేయటం బాగా చదువుకుంటున్న విద్యార్థులు స్కూల్ ఫీజులు కట్టలేక ఉన్న మేము ఉన్నామని ముందుంటున్న ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ మరియు కోడూరు నియోజకవర్గంలో ఉన్న ఓబులవారిపల్లి రైల్వే కోడూర్ చిట్వేల్ మండలం ఎంతోమందికి కంటి ఆపరేషన్ చేయించి ఎంతోమందికి చూపునివ్వడం జరిగింది ఎంతో మంచి కార్యక్రమం లు చేస్తున్న ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ నూతనంగా ఒక బృహత్ కార్యక్రమం చేపట్టింది ఇంతకు ముందు ఎప్పుడు ఎవరు చేయనటువంటి కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇంత మంచి కార్యక్రమానికి అందరూ సహకరిస్తూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అందరికీ పేరుపేరునా చెప్పటం జరిగింది ముక్కారూపానంద రెడ్డివారి సుపుత్రుడు ముక్క సాయి వికాస్ రెడ్డి వీరి సహకారంతో వీరి ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టబోతున్నారు అని ముక్క వారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ చెప్పారు. ముక్కా రూపానంద రెడ్డి లి ఆదేశాల మేరకు లిముక్కా సాయి వికాస్ రెడ్డి సహకారంతో పంచాయితీ ప్రజల శ్రేయస్సు మరియు పంచాయితీ అభిరుదిని దృష్టి ఉంచుకొని ఒక కార్యక్రమం ఆలోచించడం జరిగింది." మీ సమస్య మా పరిష్కరం " అనే పేరుతో పంచాయతీ బాట కార్యక్రమం ప్రారంభం చేయబోతున్నాం.ముక్కావారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలు మా దృష్టికి తీస్కోని రండి పరిష్కరానికి మీ తరుపున మేము పని చేస్తాం.సంప్రదించవలసిన నెంబర్. 9993351116. సర్పంచ్ అరవ శ్రీధర ముక్కావారిపల్లి.

## మందు బాబులు అలర్ట్.. లిక్కర్ అలర్జీ ముప్పు..

## హైదరాబాద్‌లో తొలి కేసు..



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి: సంతోషం వచ్చినా.. బాధ కలిగినా.. ప్రమోషన్ వచ్చినా.. డిమోషన్ వచ్చినా.. బంధువులు వచ్చినా.. ఫ్రెండ్స్ కలిసినా.. ఇలా ఏది జరిగినా..వచ్చేది ఒక్కటే మాట.. అదే మందు వేద్దామా? అని అంతలా చాలా మంది లిక్కర్‌లో మునిగితేలుతున్నారు.. అయితే, మందు బాబులు అలర్ట్ కావాల్సిన సమయం వచ్చేసింది.. ఇప్పటి వరకు లిక్కర్‌తో లివర్ చెడిపోతుందని మాత్రమే అనుకొనేవాళ్లు.. కానీ, ఇప్పుడో షాకింగ్ వ్యవహారం వెలుగు చూసింది.. హైదరాబాద్‌లో వెలుగు చూసిన అరుదైన కేసు.. మందు బాబులు ఒక్కసారి ఉలిక్కిపడేలా చేస్తోంది.. ఇది ఎందరిలో ఉంది.. ఎలా వస్తుంది.. ఎలాంటి రియాక్షన్ ఉంటుంది? ఎలా గుర్తించాలి? లాంటే అనేక సందేహాలను తెరపైకి తెచ్చింది.. మందు తాగేవారిలో ఎర్రటి దద్దుర్లతో 'లిక్కర్ అలర్జీ' అనే అరుదైన వ్యాధి సోకుతుందని చాలా మందికి ఇప్పటి వరకు తెలిసి ఉండదు.. కానీ, దాని గురించి తెలుసుకోవాల్సిన సమయం వచ్చేంది.. ఎందుకంటే మనదేశంలో లిక్కర్ అలర్జీని ఇటీవల తొలిసారి హైదరాబాద్‌లోనే గుర్తించారు. ఆగ్రా నుంచి వచ్చిన జాన్ అనే 36 ఏళ్ల యువకుడికి ఈ వ్యాధిని గుర్తించారు.. జాన్‌కు ఈ వ్యాధి సోకినట్టు హైదరాబాద్‌లోని అశ్విని అలర్జీ సెంటర్ వైద్యులు తేల్చారు.. ఇది చాలా అరుదైన వ్యాధి అని, మద్యం సేవించడం వల్ల కొంతమంది శరీరంలో అలర్జీకి సంబంధించిన మార్పులు కనిపిస్తాయంటున్నారు డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్.. అయితే, చాలా అరుదైన కేసు.. ప్రపంచంలోనే ఈ తరహా కేసులు వందకు మించి ఉండవని పేర్కొన్నారు..

## ఆంధ్ర ప్రజల అభిమానం వెలకట్టలేనిది

**గాయత్రిలోనాక్ బృందం ముగింపుకార్యక్రమంలో నాక్‌చైర్ పర్సన్ డా.ఎం.సి.ఎన్. దిలీప్ కుమార్**



శ్రీకాకుళం :ప్రజాపాలన ప్రతినిధి: గురజాడ ఎడ్యుకేషనల్ సొసైటీ అనుబంధ సంస్థ గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో గత రెండు రోజులుగా బెంగుళూరు నాక్ బృందం తనిఖీలు బుధవారంతో ముగిసాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో. తెలిపారు. శ్రీ శంకరాచార్య సంస్కృత విశ్వ విద్యాలయం ఆచార్యులు డా. మోనిప్పల్లిల్ చంద్రశేఖర నాయర్ దిలీప్ కుమార్ చైర్ పర్సన్ గా వ్యవహరిస్తున్న ఈ బృందం రెండు రోజుల పాటు కళాశాలలోని ప్రయోగశాలలు గ్రంథాలయం, జిమ్నాజియం, వివిధ శాస్త్రాల విభాగాలు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, సోలార్ ప్లాంట్, నీటి సదుపాయాలు, మెస్ ఆఫీస్, క్యాంటీన్ వంటి వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. సంస్కృత కార్యక్రమాలలో ప్రదర్శన కబబరిచిన విద్యార్థి హరి నారాయణ సాహూను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల అభిమానం వెలకట్టలేనిదాని, ఎప్పుడూ వినటమే గాని, ఈ రోజు ప్రత్యక్షంగా చూశానని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు శ్రీమతి సంయుక్త కరస్పాండెంట్ అంబటి రంగారావు ప్రిన్సిపాల్ పులికొండ శ్రీనివాసరావు, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ మార్తాండ్ కృష్ణ, అధ్యాపకులు కే వి వి సత్యనారాయణ, సీతారాం నాయుడు, వంగ . మహేష్, టి బాలాజీ ధన్వంతరి, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు, పొడుగు చరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సహాయమందించిన జ్యోతుల శ్రీనివాస్..



పిఠాపురం, ప్రజాపాలన ప్రతినిధి: పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణం నందు 1వ వార్డు అగ్రహారం నందు ఏడిద సూర్యకాంతం తాటియాకుల ఇల్లు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. ఈ నేపథ్యంలో ఇంటి నందు గల అన్ని నిత్యవసర వస్తువులు,బట్టలు సర్వం కాలిపోయి నిరాశ్రయులుగా సహాయార్థులుగా సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంలో పిఠాపురం చెందిన దళితసంఘం వైస్ ప్రెసిడెంట్ వేమగిరి రమేష్ ఫోన్ ద్వారా జనసేన నాయకులు,సాయిప్రియ సేవాసమితి అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసుకి అగ్నిప్రమాదం విషయాన్ని తెలియజేశారు.జ్యోతుల శ్రీనివాసు వెంటనే స్పందించి సోమవారం ఏడిద సూర్యకాంతం గృహానికి వెళ్లి నిత్యావసర వస్తువులైన బియ్యం,కిరణాసామాన్లు,దుప్పట్లు,కొద్ది పాటి నగదును ఆమెకు అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ..ఏడిద సూర్యకాంతం ఇల్లు పునర్నిర్మాణం చేసుకొనే సందర్భంలో తమకు తెలియజేస్తే తగు ఆర్థికసహాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేమగిరి రమేష్,జనసేన పిఠాపురం నగర నాయకులు అల్లం,ఏడిద రాము,రాజు,పెద్దాడ శేఖర్,వేమగిరి శ్రీను,అల్లం శ్రీను,వి.శ్రీకాంత్,జ్యోతుల సీతరాంబాబు,గంటా గోపి,జ్యోతుల వాసు,కోలా నాని,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో ఉద్యోగుల బదిలీ నిషేధంపై ప్రభుత్వం సడలింపు. గైడ్ లైన్స్ విడుదల చేసిన ఏపీ సర్కార్. ఈ నెల 22 నుంచి 31 మధ్య ఏపీ ఉద్యోగుల బదిలీలు... 2 ఏళ్లు పూర్తి చేసినవాళ్లకు రిక్వెస్ట్ పై బదిలీకి అవకాశం..ఒకే చోట 5 ఏళ్లు పూర్తి చేసిన వారికి రిక్వెస్ట్ పై బదిలీ.. రిక్వెస్ట్, అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో బదిలీలకు అవకాశం..

## ఎపి, తెలంగాణ మధ్య..

## గోదావరి లడాయి..

(మొదటి పేజీ తరువాయి)

**ట్రైబ్యునల్ ఎప్పుడు..!**

గోదావరిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వాటాగా దక్కిన జలాలను పునర్విభజన నేపథ్యంలో 2014 తరువాత రెండు తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. దీని కోసం గోదావరి జల వివాదాల –ట్రైబ్యున ల్ (జీడబ్ల్యూడీటీ–) ఏర్పాటు– చేయాల్సి ఉన్నా కార్యాచరణలో గడిచిన పదేళ్ళుగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. 2020 అక్టోబరు 6న నిర్వహించిన కేంద్ర జలశక్తి అపెక్స్ కౌన్సిల్ లో గోదావరి –ట్రైబ్యునల్ ఏర్పాటు– చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కోరారు. ట్రిబ్యునల్ ఏర్పడకుండా, నీటి వాటాలు తేలకుండా తెలంగాణ ప్రభు త్వం చేపట్టిన చిన్న కాళేశ్వరం, గుత్ప ఎత్తిపోతల, చనాకా– కొరటా, కాళేశ్వరం (రెండు టీ–ఎంసీ) పథకాల అనుమతు లను రద్దు చేయాలని కూడా అపెక్స్ కౌన్సిల్‌లో రాష్ట్ర జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ప్రతిపాదించారు. అప్పటి నుంచి గోదావరి బోర్డు సమావేశాల్లోనూ ఏపీ అధికారులు తమ వాదన వినిపిస్తూనే ఉన్నారు.

**గోదావరిలో 1238 టీ–ఎంసీలు**

గోదావరిలో ఏపీ వాటా కింద 1238.436 టీ–ఎంసీలు కావాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. బచావత్ ట్రిబ్యునల్‌ను అనుసరించి గోదావరి బేసిన్ కు దిగువన ఉన్న ఏపీకి మిగులు జలాలపై సంపూర్ణ హక్కు లున్నాయి.. నిర్మాణంలో ఉన్న పోలవరంతో పాటు– ఇప్పటికే కొనసాగుతున్న ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్ గతంలోనే 737.153 టీ–ఎంసీలను కేటాయించింది. 75 శాతం నీటి లభ్యతను ఆధారం చేసుకుని ఇపుడు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 165 టీ–ఎంసీలు అవసరం. వరదల జలా లపై తమకున్న హక్కును వినియోగించుకుని మరో 336 టీ–ఎంసీలను వినియోగించునే సామర్ధంతో ప్రాజెక్టులు నిర్మిస్తామని ఏపీ ఇప్పటికే ప్రతిపాదనలు పంపించింది. 75 శాతం నీటి లభ్యత ఆధారంగా గోదావరి జలాల్లో 1238.436 టీ–ఎంసీలను ఏపీకి దక్కుతాయని అంచనా. ఈ నేపథ్యంలో ఎగువ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి వాటాలతో సంబంధం లేకుండా అనుమతులిస్తే గోదావరికి దిగువ రాష్ట్రంగా ఉన్న తమ ప్రాంతం సాగు, తాగునీటి ప్రయోజనా లు దెబ్బతింటాయని ఏపీ జలవనరుల శాఖ అధికారులు ఇప్ప టికే కేంద్ర జలశక్తికి సమగ్ర వివరాలతో నివేదిక అందించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ చేపడుతున్న కొత్త ప్రాజెక్టులు, డీపీఆర్ ల పరిశీలనపై కేంద్ర జలశక్తి తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ఏపీ క్రియాశీలకమైన తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## పట్టుకు ప్రోత్సాహం ఇప్పించాలని ఎమ్మెల్యేకు పట్టు రైతులు వినతి..



గొల్లప్రోలు,ప్రజాపాలన ప్రతినిధి: : పట్టు గుళ్ళు కు ప్రోత్సాహం బకాయిలు ఇప్పించాలని గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన 400మంది పట్టు రైతులు బుధవారం ఎమ్మెల్యే పెండెం దొరబాబుకు విన్నవించారు. ఈ మేరకు భారీ ఎత్తున పట్టు రైతులు ఎమ్మెల్యే దొరబాబును కలుసుకుని పలు సమస్యలు వివరించారు. 2021–22సంవత్సరం నుండి ఇప్పటి వరకు చేబ్రోలు సెక్టార్ పరిధిలో రైతులకు సుమారు రెండు కోట్లు రూపాయలు వరకు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు.పట్టు గుళ్ళకు,చాకీ ఇన్సెంటివ్ గా బకాయిలు పేరుకు పోయాయిన్నారు.ఒక్కో రైతుకు లక్ష నుంచి రెండు లక్షలు వరకు రావలసివుందన్నారు.ధరలు, దిగుబడి లేక రైతులు ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ బకాయిలును అధికారంలోకి వచ్చిన వెంటనే ఆనాడు మీరు ఇప్పించారని రైతులు గుర్తు చేశారు.ప్రస్తుతం బకాయిలు కూడా ఇప్పించి ఆదుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దొరబాబు ఈ విషయంను సీఎం జగన్ మోహన్ రెడ్డి,వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తానన్నారు.పట్టు రైతులకు బకాయిలు ఇప్పించే బాధ్యత తమదని హామీ ఇచ్చారు.దీంతో పట్టు రైతులు ఎమ్మెల్యే దొరబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు,పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో బొత్స సమావేశం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: సర్వ శిక్ష అభియాన్ కార్యాలయం నందు జరిగిన రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉపాధ్యాయుల బదిలీలపై ప్రధానంగా గ్రేటు బి2హెడ్మాస్టర్ లకి ఐదు సంవత్సరాలు, మిగిలినటువంటి ఉపాధ్యాయులకు ఎనిమిది సంవత్సరాలుగా కాల పరిమితిని తెలియపరిచినారు .దీనికి సంబంధించి వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది .ప్రధానంగా ఏపీ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బలివాడ ధనుంజయరావు మాట్లాడుతూ తమ సంఘం తరపున మినిస్టర్ గారికి ఇచ్చిన అంశాల గురించి వివరంగా తెలియజేసినారు.

## నవీన్ పొలిశెట్టి, శ్రీలీల ముఖ్య అతిథులుగా జీ తెలుగు 18వ వార్షికోత్సవ వేడుక 'జీ మహోత్సవం

గుంటూరు, ప్రజా పాలన ప్రతినిధి మే17: సరికొత్త సీరియల్స్, భిన్నమైన కాన్సెప్ట్తో రియాల్టీ షోలతో తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2005లో ప్రారంభమైన జీ తెలుగు వినోదం, విజ్ఞానం పంచుతూ ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా కొనసాగుతోంది. ఈ విజయ పథంలో మరో మైలురాయి దాటిన సందర్భంగా 18 వసంతాల వేడుకను ఘనంగా జరుపుకుంటోంది. టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల, యంగ్ సెన్సేషన్ నవీన్ పొలిశెట్టి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జీ తెలుగు 18వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం, జీ తెలుగు మహోత్సవం మే 21న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారం కాబోతోంది.గత 18 సంవత్సరాలుగా జీ తెలుగు ఛానల్ని ఆదరించిన తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు వినోదం పంచేందుకు వార్షికోత్సవ వేడుక ఘనంగా జరగనుంది. తెలుగు ప్రేక్షకుల అశేష ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు వారి అభిమానానికి గుర్తుగా జీ మహోత్సవం వేడుకను అంతులేని వినోదంతో అంగరంగ వైభవంగా నిర్వహించనుంది.

## వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద మాడిశెట్టి నరసింహారావు కుటుంబ సభ్యులు మజ్జిగ పంపిణీ



కారంపూడి...మే17...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణము లో నీ గాంధీ బొమ్మ సెంటర్లో వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద మాడిశెట్టి. నరసింహారావు పుష్పలత వివాహ మహోత్సవ సందర్భంగా 150 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు ఈ సేవా కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లావాసవి సేవాదళ్ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి. రామారావు, ఇమ్మడిశెట్టి. వెంకటేశ్వర్లు, భవిరిశెట్టి. గురవయ్య, చింతా.మల్లయ్య, ఇమ్మడిశెట్టి.కోమలి, గ్రంధి.ప్రవంతి, చిన్ని .లక్ష్మి, మాడిశెట్టి. లక్ష్మీ సౌమ్య, ఇమ్మడిశెట్టి. ధనలక్ష్మి, జి. రమాదేవి, చింతా .సుశీల పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో నేషనల్ మొబైల్ మోనిటరింగ్ ఫోటో సిస్టం రద్దు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా




నూజివీడు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పాత పద్ధతిలోనే సమ్మర్ అలవెన్స్, పే స్లిప్పులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఉపాధిహామీ రక్షణ కోసం జరుతున్న ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.నర్సింహా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నేడు బీజేపీ ప్రభుత్వం నిర్వర్యం చేయాలని కుట్రలు చేసిందన్నారు. దాన్లో భాగంగానే ఉపాధి హామీలు రెండు పుట్లా పని, నేషనల్ మొబైల్ మానిటింగ్, ఫోటో సిస్టం తీసుకువచ్చిందన్నారు. వని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు అయినా మెడికల్ కిట్స్, పనిముట్లు, మజ్జిగ, మంచి నీళ్లు వంటి సౌకర్యాలను కల్పించడంలేదన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీని నీరుగార్చే ప్రయత్నాలు కొనసాగిస్తుందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధికి 2లక్షల50 వేల కోట్లు కేటాయించి చట్టాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసేయాలని చూస్తుందన్నారు. ఇప్పటికే రెండు పూటల పనిని పెట్టి కూలీలకు మజ్జిగ, పనిముట్లు, మెడికల్ కిట్స్ ఇవ్వకుండా కూలీలు ఇబ్బందులు గురి చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద ఉపాధి హామీ కూలీలను కలుసుకుని వారి నుండి సమస్యలు అడిగి తీసుసుకున్నామన్నారు. ఉపాధిలో రెండు పుట్లా పనిని వెంటనే ఎత్తు వేయాలని, కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచి చట్టాన్ని కాపాడాలన్నారు. కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కనీస వేతనం 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో కాంట్రాక్టర్ల పద్ధతిని ఎత్తివేయాలని, మెట్లకు పారితోశకం ఐదు రూపాయలు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు ఆపేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని చేస్తున్న ప్రాంతాల్లో కూలీలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలు వడగలుపులకు ఎండ తీవ్రతకు ఇప్పటికే జిల్లాలో నలుగురు ఉపాధి కూలీలు చనిపోయారని తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు కనీసం ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా వారిని ఆదుకునే ప్రయత్నం కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న క్రమంలో గ్రామాల్లో చెరువులు వద్ద ముళ్లపదల్లో పనిచేస్తున్న సందర్భంలో విషపు పురుగులు, తేళ్లు, పాములు కరిచి ప్రమాదాలు గురవుతున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని వైద్యంకు కావలసిన ఆర్థిక సహాకారం కూడా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కు కూలీలతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాల్లోని కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా కుంచే రామకృష్ణ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి కాకినాడ జిల్లా జగ్గంపేట మే 17: జగ్గంపేట మండలం ఇర్రిపాక జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన కుంచే రామకృష్ణను గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ప్రకటించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అనంతరం పార్టీ కండువాతో రామకృష్ణను సత్కరించారు. కుంచే రామకృష్ణను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ నన్ను గుర్తించి నాకు మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని పార్టీ ప్రతిష్ట కోసం కష్టపడి పనిచేసి రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి నా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని నెహ్రూ ని జగ్గంపేట ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, మారిశెట్టి భద్రం, జంపన సీతారామచంద్ర వర్మ, పాలచర్ల సత్యనారాయణ, బదిరెడ్డి అచ్చన్న దొర, మండపాక అప్పన్న దొర, బోదిరెడ్ల సుబ్బారావు, మలిరెడ్డి వెంకట శ్రీధర్ (సిరి) గల్లా రాంబాబు గొరిజాల వెంకన్న దొర, యర్రం శెట్టి మణికంఠ, గేద్దం బాబు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ స్వరూపానంద స్వామిని కలిసిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : మానవ జీవితాన్ని పరిపూర్ణం చేసుకునే అవకాశం ఒక్క ఆధ్మాత్మికతతోనే లభిస్తుందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి మహాస్వామిని బుధవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. సున్నపుబట్టీల సెంటర్ లోని ఒక ప్రైవేట్ నివాసంలో బస చేసిన స్వామీజిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. స్వామిజీని దర్శించుకోవడం మహాభాగ్యమని మల్లాది విష్ణు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం విశాఖ శ్రీ శారదాపీఠం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా కొనియాడారు. శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదని.. పీఠం ద్వారా సమాజ సేవలో తరిస్తున్నారని కొనియాడారు. స్వామిజీని కలిసిన వారిలో పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, దుర్గమ్మ ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు తదితరులు ఉన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



పెనమలూరు ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి పరిపాలనలో పారదర్శకత, అధికారులలో జవాబు దారీతనాన్ని పెంచారని, అంతేకాక కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా చెప్పవచ్చు. అందులో భాగంగానే సచివాలయ పరిధిలో గడప గడపకు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో యనమలకుదురు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సాగింది. ప్రతి గడపను సందర్శించి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ కిషోర్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ స్వాతి, వీఆర్వో శ్రావణి , సచివాలయ మహిళా పోలీస్ దీప్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజు, హెల్త్ సెక్రటరీ వాణి , వాలంటీర్ సతీష్, శానిటరీ సూపర్వైజర్ శేషు తదితర అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కారంపూడి జగనన్న కాలనీ వాసులకు శుభవార్త

### త్వరలో జగనన్న కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే పిన్నెల్లి

### నేరవేరనున్న పేదవాడి సొంతఇంటి కల

### పుడా ఆధ్వర్యంలో నూతన గృహాలు నిర్మించే అవకాశం..!



కారంపూడి...మే17...ప్రజాపాలన... ప్రతినిధి :గూడు లేని పేదవారికీ జగనన్న ఇచ్చిన వరం జగనన్న కాలనీలు గ్రామాలలో గూడు లేని పేదలను గుర్తించి మండల కేంద్రమైన కారంపూడిలో ఆదినారాయణ కాలనీ వెనుక జగనన్న కాలనీ ద్వారా పేదవర్గాలకు పంపిణి చేసింది ప్రభుత్వం పేదవర్గాలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న సొంతఇంటి కల సాకారం త్వరలో నెరవేరనుంది. ఈ మేరకు కారంపూడి ప్రజలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పిందని చెప్పవచ్చు. నూతనంగా ఏర్పడిన పల్నాడు డెవలప్మెంట్ అథారిటీ ద్వారా జగనన్న కాలనీలో నూతన గృహాలు నిర్మించాలని ఇప్పటికే ప్రభుత్వం భావించినట్లు సమాచారం. ఈ మేరకు కారంపూడి మండలంలో 965 నూతన గృహాలు మంజూరు అయినట్లు సమాచారం. జగనన్న కాలనీలో ప్రభుత్వం ద్వారా పట్టాలు పొందిన లబ్దిదారులు తప్పనిసరిగా ప్రభుత్వం ఇచ్చిన పట్ట జిరాక్స్ కాపీలను సంబంధిత గృహనిర్మాణ శాఖ కార్యాలయం లేదా వాలంటీర్ లేదా సచివాలయలలో తప్పనిసరిగా లబ్దిదారులు తమ పట్ట పత్రాలను అందజేయాలి ఇప్పటికే ఈ కసరత్తు కూడా గత రెండు, మూడు రోజుల నుంచి ప్రారంభం అయింది. మాచర్ల ఎమ్మెల్యే జిల్లా అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఆదేశాల మేరకు జగనన్న కాలనీలో నాలుగు బోర్లు కూడా మంజూరు అయినట్లు తెలుస్తుంది. జగనన్న కాలనీలో నూతన గృహనిర్మాణ పనులు ప్రభుత్వం పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ ద్వారా నూతన గృహలను నిర్మించి ఇస్తుందని తెలుస్తుంది. జగనన్న కాలనిలో ప్లాట్లు మంజూరు అయినవారు ఒకటి రెండు రోజుల్లో సంబంధిత గృహనిర్మాణ శాఖలో పేరు నమోదు చేసుకొని సంబంధిత పత్రాలను కూడా లబ్ధిదారులు గృహనిర్మాణ శాఖలో అందించవలసి ఉంటుంది. ఏది ఏమైనా అసలే కారంపూడిలో అద్దెలకు ఉండాలి అంతే వేలకువేలు అద్దెలతో పేదవర్గాలు ఇబ్బంది పడుతున్న తరుణంలో పేదవాడికి సొంతఇంటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం త్వరలోనే జగనన్న కాలనీలో నూతన గృహాలను నిర్మించనుంది దీనితో గూడు లేని పేదవారి సొంతఇంటి కల నెరవేరనున్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా జగనన్న కాలనీలో స్థలం వచ్చి పట్టరాని వారికీ ఒకటి రెండు రోజుల్లో పట్టాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏది ఏమైనా జగనన్న కాలనీలో గృహాల నిర్మాణం కోసం ఎప్పటినుండో ఎదురు చూస్తున్న పేదవర్గాలకు ప్రభుత్వం తీపికబురు చెప్పిందన్న మాట అక్షరసత్యంగా చెప్పవచ్చు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 18, మే 2023

# అజేయుడు పరాజితుడైన వేళ..

స్థూలంగా చూస్తే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి అంత ప్రత్యేకత ఏమీ లేదు. ఆ రాష్ట్రంలో అయిదు సంవత్సరాలకోసారి ప్రత్యామ్నాయ ప్రభుత్వం వస్తూనే ఉంటుంది. 2018లో కాంగ్రెస్ మద్దతుతో ఏర్పడిన కుమారస్వామి ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ 2019లో కుట్రపూరితంగా కూలదోసింది. ఒక వేళ అలా జరిగి ఉండకపోయినా కుమార స్వామి ప్రభుత్వం అంతర్గత కలహాలతో ఎప్పుడో పడిపోయి ఉండేది. లేదూ, ఈ ఎన్నికల్లో మట్టికరిచి బీజేపీకి అధికారం అప్పజెప్పి ఉండేది. 13 మంది కాంగ్రెస్, ముగ్గురు జనతాదళ్ (సెక్యులర్) ఎమ్మెల్యేలు రాజీనామా చేయడం వెనుక మోదీ, అమిత్ షాలు అమలు చేసిన 'ఆపరేషన్ కమల్' లేదని ఎవరూ చెప్పలేరు. న్యాయవ్యవస్థ కూడా వారికి ఆనాడు సహకరించింది. పోనీ, ఈ ఆపరేషన్ కమల్ అమలు చేసిన తర్వాతనైనా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని సరిగా నడిపారా అంటే అదీ లేదు. దేశంలో ఎక్కడా లేనంత అవినీతి, అరాచక పాలనను తమ పార్టీ ప్రభుత్వం కొనసాగిస్తున్నా మోదీ అడ్డుకోలేకపోయారు. తన వ్యక్తిగత ఆకర్షణ, హిందూత్వ రాజకీయాలు, ఎన్నికల వ్యూహరచన ఈ మూడూ కలిస్తే అంతర్గత కలహాలతో సతమతమవుతున్న కాంగ్రెస్‌ను మరోసారి ఓడించవచ్చునని ఆయన భావించారు. కర్ణాటకకు పదే పదే వచ్చి ఊరూ వాడా తిరిగారు. ముఖ్యమంత్రుల్నీ, కేంద్రమంత్రుల్నీ, సంఘ్ పరివార్ దళాల్నీ తిప్పారు. గుళ్లూ గోపురాలు సందర్శించారు. అంతకుముందే హిజాబ్, హలాల్ వంటి అంశాలను తెరమీదకు తీసుకువచ్చారు. ఎన్నికల సమయంలో బజరంగ్ దళ్ నిషేధాన్ని వివాదం చేసి హనుమాన్ చాలీసాలను చదివించడం సాగించారు. ఎన్నికల సమయంలోనే 'కేరళ ఫైల్స్' సినిమాను విడుదల చేయించి కర్ణాటకలో ప్రచారం చేశారు. అయితే అవేవీ ఫలించలేదు. గతంలో ఎన్నడూ లేనంత భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలిచింది. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న బీజేపీ ఆకాంక్షను దక్షిణాది ప్రజలు ఆమోదించలేదు. కర్ణాటక ఎన్నికల్లో ఈసారి త్రిముఖ పోటీ కాకుండా ద్విముఖ పోటీ జరిగినందువల్లే కాంగ్రెస్ అధిక సీట్లు సాధించగలిగింది. కన్నడిగులు ఈ సారి తమ ఓట్లను చీలనివ్వలేదు. బీజేపీ విధానాల పుణ్యమా అని మైనారిటీలు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపారు. ఆనవాయితీగా సైంధవ పాత్ర పోషించే జనతాదళ్ (ఎస్)ను అడ్డు తొలగించుకున్నారు. ద్విముఖ పోటీ జరిగినప్పుడు ప్రజా వ్యతిరేకత ఉన్న ప్రభుత్వం ఆత్మరక్షణలో పడక తప్పదు. పైగా మోదీ పుణ్యమా అని అక్రమంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వద్ద చెప్పుకోవడానికి ఒక్క ఘనకార్యమూ లేదు. 40 శాతం కమిషన్ గురించి ప్రతిపక్షాలు చేసిన ప్రచారం మారణాయుధంగా మారింది. డబుల్ ఇంజన్ సర్కార్ గురించి ఎంత ఊదరగొట్టినా ఒక ఇంజన్ తుప్పుపట్టి ముందుకు సాగనప్పుడు మోదీ మాత్రం ఏమి చేయగలరు? బహుశా మోదీ తనను తాను ఎక్కువ అంచనా వేసుకుని ఉంటారు. అదే కాకపోతే కర్ణాటక ఎన్నికలు సమీపిస్తున్నాయని తెలిసినా రాహుల్ గాంధీపై ఎందుకు అనర్హత వేటు వేయిస్తారు? కాంగ్రెస్ తనను ఏమీ చేయలేదనేది ఆయన ధీమా కావచ్చు. కాంగ్రెస్‌పై మాత్రమే కాదు, ప్రతిపక్షాలపై కూడా ఆయనకు చిన్నచూపు ఉన్నది. విపక్ష నేతలనందరినీ కేసుల్లో ఇరికించినా, ఈడీ, సిబిఐ దాడులు చేయించినా తననేమీ చేయలేరనే అతి ఆత్మవిశ్వాసం మూలంగానే ఆయన విశృంఖలంగా వ్యవహరించారు. పార్లమెంట్ సహా పలు రాజ్యాంగ వ్యవస్థలతో చెలగాటమాడారు. పోనీ తన పార్టీలో ఉన్న వారి పట్ల కూడా ఆయన ఉదారంగా వ్యవహరించారా అంటే అదీ లేదు. కర్ణాటకలో సీనియర్ నేత యడ్యూరప్పతో పాటు అనేకమంది నేతలను లొంగదీసుకునే ప్రయత్నం చేశారు. లింగాయత్‌ల అధిపత్యాన్ని అంగీకరించేది లేదన్నారు. తాను పోటీ చేయమన్న చోట పోటీ చేయాల్సిందేనన్నారు. అనేకమంది సీట్లు మార్చారు. తన స్వంత రాష్ట్రం గుజరాత్‌లో అయితే ఇలాంటి ప్రయోగాలు చెల్లుతాయేమో కాని తాను ఆడింది ఆట కావడానికి కర్ణాటక, గుజరాత్ కాదు కదా. 'నేను లోకల్' అని కర్ణాటక ఓటరు ప్రకటించాడు. లింగాయత్, ఒక్కలిగలు మాత్రమే కాదు, బీసీలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు కూడా అత్యధిక సీట్లు కాంగ్రెస్‌కు అప్పజెప్పారు. భారత రాజకీయాల్లో మతం కన్నా కులం పాత్ర బలంగా ఉంటుందని మరోసారి తేలింది. బిజెపి విద్వేష రాజకీయాలను పౌర సమాజం, విద్యావంతులతో పాటు సామాన్యులు కూడా వ్యతిరేకిస్తున్నారన్న విషయాన్ని కర్ణాటక ఎన్నికలు రుజువు చేశాయి. ఉదాహరణకు అత్యంత ధనికుడైన ఆరోగ్యమంత్రి సుధాకర్ మన హాస్యనటుడు బ్రహ్మానందం లాంటి హేమాహేమీలను రప్పించి ప్రచారం చేయించుకున్నా ఒక కోచింగ్ సంస్థ నడిపే సామాన్య యువకుడి చేతుల్లో ఓడిపోయాడు. 13 మంది బిజెపి మంత్రులతో పాటు, మూడు రాష్ట్రాలకు పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న, నాలుగుసార్లు వరుసగా గెలిచిన సి.టి. రవి కూడా తన ఒకప్పటి కుడిభుజం చేతుల్లో పరాజయం చెందాడు. ఒకప్పుడు ఇందిరాగాంధీ గెలిచిన చిక్‌మగళూర్ 19 సంవత్సరాల తర్వాత మళ్లీ కాంగ్రెస్ వశమైంది. 'దక్షిణాది రాజకీయాలు భిన్నంగా ఉంటాయి, అక్కడ మా పప్పులేమీ ఉడకవు' అని అనేక మంది బీజేపీ నాయకులు ఇప్పుడు ఢిల్లీలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం వారికి ఇదివరకు తెలియనిదేమీ కాదు. అయితే ఆ వాస్తవాన్ని మోదీ, అమిత్ షాలకు చెప్పే ధైర్యం ఎవరికీ లేదు. దేశంలో ఎక్కడైనా తామే చక్రం తిప్పగలమని, తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించి నెగ్గుకు రాగలమని ఆ ఇద్దరు అగ్రనేతలు భావించారు. ఢిల్లీ నుంచే అన్ని విషయాల్లో చక్రం తిప్పితే కాంగ్రెస్ మాదిరి దెబ్బతింటామన్న విషయం వారు గ్రహించలేకపోయారు. కర్ణాటకలోనే కాదు దేశమంతటా తమ పార్టీలోనే హేమాహేమీలైన నాయకులను వారు ప్రక్కన పెట్టి అందర్నీ తమ చెప్పుచేతుల్లో పెట్టుకునే ప్రయత్నం చేశారు. కేంద్రమంత్రులను నామమాత్రం చేశారు. పార్లమెంట్‌లోనూ, బయటా జీహూజూర్‌ల ద్వారా పరిస్థితులను అదుపులో పెట్టుకునేందుకు యత్నించారు. కర్ణాటకలో ఇలాంటివేవీ చెల్లకపోవడం మోదీ, షాలు భావి సంకేతాలుగా భావించాలి. సంఘటితంగా పోరాడితే ఎంతో కొంత సత్ఫలితం వస్తుందని కర్ణాటక ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ గుర్తించి తీరాలి. అయితే తనను తాను అరివీర భయంకరుడులా చిత్రించుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇప్పుడు ప్రతి ఎన్నికలూ ఒక అగ్నిపరీక్ష లాంటివి. ఎందుకంటే తాను తప్ప ఎవరూ బిజెపిని గెలిపించలేరనే వాతావరణాన్ని ఆయనే కల్పించుకున్నారు. ప్రతి చోటా 'మోదీ, మోదీ' అంటూ జనాలు జయధ్వానాలు చేస్తుంటే ఉప్పొంగిపోయారు. తన చుట్టే పార్టీ కేంద్రీకృతమయ్యేలా చూసుకున్నారు. అదే ఇప్పుడు మోదీకి భారంగా పరిణమించే పరిస్థితి ఏర్పడుతోంది. పరిపాలనను గాలికి వదిలేసి నిత్యం ఎన్నికల పైనే దృష్టి కేంద్రీకరించాల్సిన పరిస్థితి కనపడుతోంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఇతర రాష్ట్రాల్లో ప్రతిఫలించకుండా మోదీ అహోరాత్రాలు పనిచేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. దక్షిణాదిలో తాము అధికారంలో ఉన్న ఒక్క రాష్ట్రం కర్ణాటకను కోల్పోయిన తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో గెలవడం బీజేపీకి అనివార్యంగా మారింది. అయితే ఆ రాష్ట్రంలో గెలిచే పరిస్థితులు, కనీసం నిలదొక్కుకునే పరిస్థితులు అంత సులభంగా కనిపించడం లేదు.

# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుకు కారణమెవరు..?

# బీజేపీ నా ..? మోడీనా..?

క్రీ.పూ 500 సంవత్సరాల క్రితమే ఏథెన్స్ లో సాధారణ ప్రజలను తమ మాటలతో మెప్పించడం, ఏది చెబితే సంతోష పడతారో, ఎలాగ చప్పట్లు కొడతారో తెలుసు కొని ఉపన్యాసాలతో, మైమరపించే ప్రసంగాలతో ప్రజలను ఒప్పించే రాజకీయ పటిమగల వారు కొంత కాలం అధికార భోగాలు అనుభవించారు. వీరి వల్ల ప్రజా స్వామ్యం – ధనిక స్వామ్యం గా మారి పోయింది. భారత్ లో ముఠా స్వామ్యం గా మారిపోయిన ప్రజాస్వా మ్యాన్ని చూస్తుంటే నాటి ఏథెన్స్ రాజ కీయాలు నేడు భారత ఉపఖండంలో కి ప్రవేశించాయా..? అనే అనుమానం కలు గుతున్నది. తాజాగా కర్ణాటక లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక పాఠాలు మన ముందుకొచ్చాయి. బంతి పూలతో నిండా పరుచుకున్న ఎల్లో కార్పెట్ లా మారిన బెంగుళూరు రహదారులలో రోడ్ షోలతో ప్రజలని మంత్ర ముగ్ధుల్ని చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్ టి సి బస్సులు, మెట్రో రైళ్లు, టీ కొట్లు సాధారణ సభలల్లో ప్రసంగించిన రాహుల్ గాంధీ, సర్వేలకందని తీర్పునిచ్చిన కన్నడ ప్రజల రాజకీయ చైతన్యం ఆశ్చర్యానికి గురి చేసింది. 224 అసెంబ్లీ స్థానాలు గల కర్ణాటకలో 136 స్థానాలలో కాంగ్రెస్, అందులో సగం కంటే తక్కువ 65 బిజెపి, గతం కంటే తక్కువ గా JD (S) 22 దక్కించుకున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ చేసిన కృషి కంటే బీజేపీ చేసిన తప్పిదాలే కాంగ్రెస్ కు కలిసొచ్చింది . బీజేపీ భుజానికెత్తుకున్న హిందుత్వ అజెండా హిందూ మతానికి ఏమి చేసిందో తెలియదు గానీ మైనారిటీల మీద హింసను బాగా తీవ్రం చేసింది. ముక్కోటి దేవుళ్లను పూజించే హిందువులకు, యేసు, అల్లా , బుద్ధ వంటి వారిని కలుపుకో వడానికి వెనుకాడరు. కానీ మతం ప్రధాన ఎజెండా గా రాజకీయాలు చేయాలనుకున్న బీజేపీ కి కర్ణాటక బెడిసికొట్టింది. ముస్లిం లకు వ్యతిరేకంగా హిజాబ్, హలాల్, అజాన్ ల మీద తీసుకున్న నిర్ణయాలు దేశమంతటా చర్చకు దారి తీసింది. ఈ మత కల్లోలం వల్ల హర్ష అనే భజరంగ్ దళ్ కార్య కర్త కాలి బూడిదై పోవడం ప్రజలందరికీ బాధను కలిగించింది. బసవరాజు బొమ్మై నిర్ణయాల వల్ల అనేక మంది ముస్లిం యువతులు పాఠశాల, కళా శాల విద్యకు దూరమయ్యారు. అనేక చర్చిలు, మసీదుల మీద కాషాయ జెండాలు ఎగరేయడం, గణేష్ ఉత్సవాలు, హనుమాన్ జయంతుల సందర్బంగా చేసిన అలజడులు సమాజం హర్షించలేకపోయింది. మత స్వేచ్ఛ రక్షణ పేరిట 2021 డిసెంబర్ లో



తీసుకొచ్చిన చట్టం క్రైస్తవుల మీద హింసను చెలరేపి అభద్రతకు దారి తీసింది. అధిక సంఖ్యలో క్రైస్తవంలో వున్న దళిత సమాజానికి ఈ చట్టం అవరోధంగా మారింది. కొన్ని చోట్ల క్రీస్తు, మేరీ మాత స్థూపాలు, చర్చిలను కూల గొట్టటం వంటి మైనారిటీ మత వ్యతిరేక విధానాలను ఏ ఒక్కరు కూడా సమర్థించలేదు. ముస్లిం ల కోసం వున్న 4 శాతం రిజర్వేషన్లు తొలగించడం ముస్లిములకు కనీస జీవన విధానం లేకుండా చేయడమే. లింగాయత్ లకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే అది ముస్లిం లకు తొలగించాల్సిన అవసరం లేదని లింగాయతులు కూడా పెదవి విరిచిన సందర్భాలు వున్నాయి. మదర్ ఆఫ్ డెమోక్రసీ యని పార్లమెంటులో ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ నుండి రాజ్య సభలో గానీ, లోక్ సభ లో గానీ ఒక్క ముస్లిం అభ్యర్థి కూడా లేరు, అదే సూత్రాన్ని కర్ణాటకలో అమలు చేశారు, ఒక్క అసెంబ్లీ సీటు కూడా ముస్లిం లకు కేటాయించలేదు. కాంగ్రెస్ 6 మంది ని గెలిపించుకున్నది. బీజేపీ లో ఒక్క st mla కూడా లేరు. మెజారిటీ దళితులు బీజేపీ కి ఓటు వేయలేదని సర్వేలు వెల్లడించాయి . బీజేపీ తీసుకొచ్చిన మైనారిటీ అణచివేత విధానాలను మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, శివకుమార్ , అనేకమంది ప్రజాస్వామ్య వాదులు, చరిత్రకారులు రామచంద్ర గుహ వంటి వారు సోఫిస్ట్, ఫాసిస్ట్ విధానాలను బహిరంగంగా నే వ్యతిరేకించారు. బీజేపీ కీలక నేత, మాజీ ముఖ్య మంత్రి యెడ్యూరప్ప, జగదీష్ షెట్టర్ వంటి సీనియర్ నేతలు మైనారిటీ వ్యతిరేక విధానాలను తప్పు పట్టారు. బీజేపీ కి వెన్ను దన్ను గా పెద్ద దిక్కుగా నిలబడిన యెడ్యూరప్పకు సముచిత స్థానం కల్పించక పోగా అత్యంత బలహీనుడైన బసవరాజు బొమ్మై కి పార్టీ పగ్గాలు అందించడం కూడా పార్టీకి తక్కువ నష్టమేమి చెయ్యలేదు. మాజీ ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై తో సహా స్థానికులకెవరికీ ప్రాధాన్యత నివ్వలేదు. అంతా నరేంద్ర మోడీనే, కొన్ని సభలల్లో మోడీ మాత్రమే కనబడే వారు. ప్రసంగాలు, విమర్శలు మినహా ప్రజల విషయాలు మాట్లాడే వారు కాదు. రామరాజ్యం స్థాపిస్తామని చెప్పిన మోడీ, చివరి సమయంలో మాట మార్చి జై భజరంగి భలి అనే నినాదం అందుకున్నారు. రామ రాజ్యమా ? భజరంగి రాజ్యమా ? తేల్చుకోలేక ప్రజలు అయోమయం లో పడ్డారు. ఉల్లిపాయలు – ఆలు గడ్డలు ప్రభుత్వాన్ని కూల్చిన సందర్భాలు దేశంలో చూసాం. ఇప్పుడు కూడా పెరిగిపోయిన పెట్రోలు ధరలు, గ్యాస్ మంటలు కూడా కొంత ప్రభావం చూపించాయి. ఇకపోతే పప్పు ముద్ర వేయబడి ఎగతాళికి గురైన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర అనంతరం చేసిన ప్రసంగాలలో అదానీ, అంశం తో పాటు కర్ణాటకలో బయటపడిన 40 శాతం లంచం, ఉద్యోగాల లో జరిగిన అవినీతి కుంభకోణాలు ప్రజలకు వివరించి చెప్పడంలో రాహుల్ గాంధీ సఫలమ య్యారు. ఇకపోతే, టిప్పు సుల్తాన్ మీద చేసిన తప్పుడు ప్రచారం, చరిత్ర వక్రీకరణలు, ఒక వర్గాన్ని కించ పరుస్తూ చేసిన విద్వేష పూరిత ప్రసంగాలను కన్నడ ప్రజ లు ఆమోదించలేదు. బెంగుళూరు తో పాటు ముంబై కర్ణాటక, ఆంధ్ర కర్ణాటక, తమిళ కర్ణాటకలలో అధికంగా కాంగ్రెస్ గెలుచుకుంది. అంటే బీజేపీ కి తెలుగు, తమిళ, మరాఠీ లలో ఏమాత్రం అవకాశం ఇయ్యబోమనిచెప్పిన భావన స్పష్టంగా కనిపిస్తున్నది. భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేడ్కర్, సాంఘిక విప్లవ కారులు, సంఘ సంస్కర్తలు జ్యోతి రావు పూలే, పెరియార్ ల జీవిత చరిత్రలు పాఠ్య పుస్తకాలనుండి తొలగించడం, స్వాతంత్ర్య సమర యోధులు గాంధీ మీద దేశ ద్రోహి ముద్ర వేయడం, గాంధీ హంతకులు గాడ్సేని కీర్తించి గాంధీని అవమానించడం భారత్ హిందుత్వ దేశం చెయ్యాలనుకున్న ఆర్ ఎస్ ఎస్ మత తత్వ సంస్థ అధినేత సావర్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రవేశ పెట్టారు. వంటి తప్పుడు చర్యలు బీజేపీ మీద వ్యతిరేకత పెరగడానికి కారణమయ్యింది. గత ఐదేళ్లలో ఇవ్వని ఉద్యోగాలు ఎన్నికల సందర్బంగా ప్రతి సంవత్సరం పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన నరేంద్రమోడీ వాగ్దానం ఓటరును నమ్మించలేక పోయింది. బీజేపీ రెండవ సారి అధికార పీఠమెక్కిన తరువాత మొదలైన బుల్డోజర్– డబుల్ ఇంజిన్ నినాదం ప్రతికూల ప్రభావం చూపింది. సెక్యులర్ భారత్ లో విభిన్న కులాలు, బహుళ మతాలు, అనేక భాషలు సంస్కృతులు, సంప్రదాయాలు మనిషి తో విడదీయలేని అనుబంధం ఏర్పడింది. ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే మతం అంటూ భవిష్యత్తులో జనం మీద రుద్దబోతున్న ఉత్తరాది భాషలు సంస్కృతి, సంప్రదాయాల బ్లూ ప్రింట్ స్పష్టంగా అర్ధమయ్యింది. భారదేశానికి తీసుకోవలసిన నిర్ణయాలన్నీ భారత పార్లమెంటులో కాకుండా గుజరాత్ లో నిర్ణయించి చర్చలేకుండా నే పార్లమెంట్ ఆమోదం పొందడం వంటి విధాన పరమైన అంశాలను దక్షిణాదులు పసిగట్టిన పద్ధతి కర్ణాటక ఎన్నికలు రుజువు చేశాయి. బీజేపీ చేసిన ప్రచార కమిటీలో మహిళలు కనబడలేదు. కాంగ్రెస్ ప్రచారం లో ప్రియాంక గాంధీ చొరవ తీసుకొని మరి ప్రజలతో కరచాలనం చేయడం, నమ్మకంగా మాట్లాడడం అప్పుడప్పుడు సోనియా గాంధీ సభలల్లో ప్రసంగించడం కూడా జరిగింది. ఎన్నికలంటే ఏక నాయకత్వం, నిరంకుశత్వపోకడలకు ప్రజా స్వామ్యం లో చోటు ఉండదని నిగ్గుతేల్చబడింది. గత ఐదు సంవత్సరాలలో చెప్పడానికి చేసిందేమి లేక ఔటర్ రింగ్ రోడ్లు, వన్దే భారత్ రైళ్లను ప్రచారం జరిగింది, వివిధ రకాల పన్నులతో ఖాళీ అయిపోతున్న జేబులకు నింపే అవకాశాలు లేకపోవడం, ఉపాధి అవకాశాలు కొత్తగా రాలేదు గానీ, ఏడున్నర లక్షల కోట్ల కంపెనీలు మూత బడ్డాయని ఆర్థిక మంత్రి ఘనంగా పార్లమెంటులో ప్రకటించింది. హిందుత్వ వాదం అనే సెంటిమెంటు కింద ఎన్ని కథలు చెప్పిన వింటారని రోజులకు నూకలు చెల్లినట్టు కర్ణాటక ఎన్నికలు నిరూపించాయి. కొత్తగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సీసాలో పాత సారా పోస్తుందా.. లేక ప్రజాస్వామ్యాన్ని, నిలబెడుతుందా. వేచి చూడాలి.



పులుగుజ్జు సురేష్
సామాజిక విశ్లేషకులు
7093481626

# మా 'క్వియర్' పిల్లలకూ సమాన హక్కులు ఇవ్వండి!

రాజ్యాంగ ధర్మాసనంలోని ప్రధాన న్యాయమూర్తి,మిగతా అందరు న్యాయమూర్తులకు, మేము హైదరాబాదులో 'క్వియర్ బంధు' అనే తల్లిదండ్రుల సంఘం తరపున అనేకమంది క్వియర్ వ్యక్తులు వివాహ సమానత్వం కోసం మీ కోర్టులో వేసిన పిటిషన్‌లకి సానుకూలంగా స్పందించమని విన్నవించుకుంటున్నాం.ట్రాన్స్, గే, లెస్బియన్, బైసెక్సుల్ పిల్లల తల్లిదండ్రులుగా మా పిల్లలు క్వియర్ వ్యక్తులుగా సమాజంలో ఎదుర్కొన్న తీవ్ర వివక్ష, పక్షపాతం, వెలివేతలని మేము ప్రత్యక్షంగా చూసాం. చదువుకునే స్కూళ్లల్లో తోటి విద్యార్థులు, కుటుంబాల్లో బంధువులు, పని స్థలాల్లో తోటి ఉద్యోగుల వేధింపుల వల్ల వాళ్ళు పడిన వేదన వారి మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. మన సమాజంలో సమలైంగికత, ట్రాన్స్ ధోరణులు లేవని, ఇదంతా పాశ్చాత్య సంస్కృతి అని 'భారతీయ సంస్కృతి' పేరిట క్వియర్ వ్యక్తులని వ్యతిరేకించి, వేధించే ధోరణులు 150ఏళ్ల క్రితం బ్రిటిష్ వాళ్ళు చేసిన చట్టాలతో మొదలయినవే తప్ప అంతకంటే ముందువి కావు. భారతీయ సమాజం, సంస్కృతి క్వియర్ లైంగికతని, ట్రాన్స్ సంస్కృతిని సమర్థించింది అనటానికి మన పురాణాలే నిదర్శనం. అయితే 1947లో స్వతంత్రం వచ్చినప్పటికీ మన గణతంత్ర వ్యవస్థ ఆ బ్రిటిష్ చట్టాలని, ఆయా వేధింపు ధోరణులని కొనసాగించింది. ఆ తర్వాత దాదాపు 70ఏళ్ల పాటు భారత ప్రజాస్వామ్యం, ప్రభుత్వాలు క్వియర్ ప్రజలు తమ దేశంలో ఉన్నారనే సంగతే మర్చిపోవటంతో మా పిల్లల వంటి అనేక మంది ప్రజల బాధ, వేదన కొనసాగింది. 2014 నుంచి మీ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులు – 2014లో నల్సా తీర్పు, 2018లో 377 చట్టాన్నుంచి సమ లైంగికతని తీసేస్తూ వచ్చిన తీర్పు, ఆ తర్వాత 2019 ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల పరిరక్షణ చట్టం క్వియర్ వ్యక్తులని, సమూహాలని నేరపూరిత చట్టాల పరిధి నుంచి బయటకి తెచ్చి కొంత ఉపశమనాన్ని కల్పించాయి. ఆయా తీర్పుల ద్వారా భవిష్యత్తులో మా పిల్లలు ఈ దేశంలో పూర్తి స్థాయి పౌరులుగా బతకవచ్చనే ఆశని ఉన్నత న్యాయస్థానం మాకు కల్పించింది. అయితే ఇవి మొదటి అడుగులేనని, పూర్తి పౌరసత్వం, రాజ్యాంగం కల్పించే సమానత్వం పూర్తిగా పొందటానికి క్వియర్ వ్యక్తులు, సమూహాలు ఇప్పటికీ చాలా దూరంలో ఉన్నారని మాకు తెలుసు.ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పులు క్వియర్ వ్యక్తులకు పూర్తి స్థాయిలో పౌర, ఆర్థిక, రాజకీయ హక్కులు ఇచ్చే దారులని వేశాయని మేము విశ్వసిస్తున్నాం. చదువు, ఆరోగ్యం, ఉద్యోగం చేసే హక్కులు మాత్రమే గాక తాము ఎంచుకున్న వ్యక్తులతో కుటుంబాన్ని ఏర్పర్చుకునే హక్కు, వివాహం చేసుకునే హక్కులు వారికి ఇవ్వటం అత్యవసరం. ఇల్లు అద్దెకి తీసుకోవటం, మాల్‌లో షాపింగ్ చెయ్యటం, సినిమాకి వెళ్ళటం వంటి ఎంతో సాధారణ విషయాలని కూడా డబ్బున్నప్పటికీ క్వియర్ వ్యక్తులు ఇప్పటికీ చేసుకోలేకపోతున్నారు. తల్లిదండ్రులుగా ఈ మాత్రం హక్కులని కల్పించే న్యాయపరమైన చట్రం లేకపోవటం మమ్మల్ని ఎంతో కలవరపెట్టి, భయపెట్టే విషయం.క్వియర్ వ్యక్తులకు కల్పించే పూర్తి సమాన హక్కులు వాళ్లకి కుటుంబాల్లో సమానత్వాన్ని ఇవ్వటమేగాక, కుటుంబాలు వారిని బయటకు నెట్టినప్పుడు స్వతంత్రంగా బతకటానికి ఎంతో ఉపకరిస్తాయి. అలా వారిని బైటకు నెట్టే కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఈ మధ్యనే ఢిల్లీలో జరిగిన ప్రజా వేదిక తెచ్చిన 'ఆప్నోన్ కా బహుత్ లగ్తా' (మన వాళ్ళే మనల్ని చాలా బాధిస్తారు) అనే నివేదిక పుట్టి పెరిగిన కుటుంబాలు, వివాహంతో ఏర్పడే కుటుంబాలు రెండూ కూడా క్వియర్ వ్యక్తులని, అజ్ఞానం, పక్షపాతం వల్ల హింసించి వేధిస్తాయనే విషయాన్ని బయటకి తెచ్చింది. చట్టపరమైన హక్కులు క్వియర్ వ్యక్తులకి అవసరమైన రక్షణ, సహకారం అందించి డిగ్నిటీతో జీవించగలిగే అవకాశాన్ని కల్పిస్తాయి. మన దేశంలో వివాహపరమైన హక్కులు మతపరమైన వ్యక్తిగత చట్టాల ద్వారా లభిస్తాయని, అవి చాలా సంక్లిష్టతతో కూడుకున్నవనీ, వాటిని మార్చటానికి చాలా వ్యతిరేకత ఉందనీ మాకు తెలుసు. అయితే మీ ముందుకు వచ్చిన అనేకమంది పిటిషనర్లు అర్థించినట్లు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకునే అందరికీ అనువుగా తయారు చేసిన మన దేశ పౌర వివాహ చట్టం స్పెషల్ మ్యారేజ్ చట్టంలో మార్పులు చేసి సమ లైంగికులకి వివాహం రిజిస్టర్ చేసుకునే హక్కు, దాని ద్వారా లభించాల్సిన ఇతర హక్కులు, వివాహం లేకుండా తమకి నచ్చిన వారితో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకునే హక్కులు కల్పించాలని మేము మిమ్మల్ని అర్థిస్తున్నాం. ఇతర పర లైంగిక వ్యక్తులు, ట్రాన్స్ కాని వ్యక్తుల లాగే మా పిల్లలకి కూడా కుటుంబం ద్వారా లభించే అన్నిరకాల హక్కులు – పిల్లలని పెంచుకునే హక్కు, వంశ పారంపర్యంగా వచ్చే ఆస్తి హక్కు, ఇన్స్యూరెన్స్, బ్యాంకు అకౌంట్స్ వంటి సదుపాయాలు ఏర్పర్చుకుని హక్కులు అన్నీ కూడా లభించేటట్లు చెయ్యాలని మేము కోరుకుంటున్నాం. మా క్వియర్ పిల్లలు కూడా, తమ ఇతర అక్కలు, చెల్లెళ్లు, అన్నలు, తమ్ముళ్ల లాగే అన్ని రకాల హక్కులని పొంది వారితో సమానంగా జీవితాన్ని అనుభవించే అవకాశాలు పొందాలని మేము ఆశిస్తున్నాం. తల్లిదండ్రులుగా పిల్లలు అందరినీ సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంటుంది.

## పేద ఆడబిడ్డల కానుక... కల్యాణ కానుక



పిడుగురాళ్ల... మే17...ప్రజాపాలన... ప్రతినిధి :గురజాల మండలం తేలుకుట్ల గ్రామం లో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద, నిరుపేద ఆడబిడ్డల ఆశల కానుక కల్యాణ కానుకని పెళ్లికూతురు తేజశ్రీ ఖితాబిచ్చింది. గురజాల మండలం తేనుకుట్ల గ్రామంలోని కనిగిరి సైదారావు నాగజ్యోతి ల కుమార్తె తేజశ్రీ నాగదుర్గ కు బుధవారం పెళ్లికానుకని చింతలపూడి బ్రదర్స్ బాబాయ్ గుంటుపల్లి రామారావు అందజేశారు. ఈ సందర్భంగా బంగారపు తాళి బొట్టుతో పాటు పట్టుచీర, సారెను నూతన పెళ్లికూతురుకు ఇచ్చి దీవించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతలపూడి శ్రీనివాసరావు, పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పిలుపు మేరకువధువు తేజశ్రీ కి పెళ్లి కానుకని అందజేయడం జరిగిందన్నారు. గుంటుపల్లి తో పాటుగా ట్రస్ట్ సభ్యులు, చింతలపూడి సైన్యం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయాలకు నియామక పత్రాలు అందజేసిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట 17 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కా లంలో రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి ఆయాలకు పో స్టులు మంజూరు చేయడం జరిగింది ఈ పోస్టుల్లో ని యమితులైన వారికి ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను ఆయన స్వగృహంలో నియమితులైన వారికీ నియామక పత్రాలు అందజేశారు వీటిలోపోచంపల్లి ,సింగవరం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలకు కొత్త గా ఆయాలుగా సింగవరంనకు జల్లే రాణి,పోచంపల్లికి ఇరుగు రత్నకుమారి,బూతుకూరి భారతి ఉ న్నారు.అనంతరం భాను మాట్లాడుతూ నూతనంగా అంగ న్వాడి కేంద్రాలకు ఆయాలుగా నియమితులైన వారు సమర్థవంతంగా విధులు నిర్వహించి గ్రామాలలో మం చి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో మాజీ యార్డ్ డైరెక్టర్ ఇరుగు రవీంద్ర, సిడిపిఓ లక్ష్మీ భార్గవి,సూపర్వైజర్లు బిబి జాను,సువర్ణ తది త రులు పాల్గొన్నారు.

## 317 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట మే 17 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని 317 రోజులుగా పేదలకు ఆహారాన్ని అందించే గొప్ప ఉద్దేశంతో టిడిపి జాతీయ కోశాధికారి మాజీ ఎ మ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో కొనసాగిస్తూ వస్తున్నారు. అదే క్రమంలో బుధవారం రోజు కూడా అన్న క్యాంటీన్ కొనసాగించి పలువురు అన్నార్తులకు అన్నదానాన్ని చేశారు బుధవారం తా తయ్య సొంత నిధులతో ఆహారాన్ని ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, గెల్లా వైకుంఠేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రారంభించారుఈ కార్యక్రమంలో రవి,ప్రసాద్, షేక్ అక్బర్, షేక్ షరీఫ్,నరి, సూర సతీష్, కుంభా కోటి, ఎం శ్రీనివాస్, సర్వేపల్లి శ్రీని వాస్, వేట వెంకయ్య, పొట్టాబత్తిన రాము, శ్రీను ఎస్ ఎల్ టి స్టాఫ్ పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయితీ గా గోకవరానికి గుర్తింపు.. 50, వేలు నగదు బహుకరణ

గోకవరం ప్రజా పాలన మే16: మండల కేంద్రమైన గోకవరం గ్రామా పంచాయితీ ని 2021 -22 సంవత్సరమునకు గాను ఉత్తమ గ్రామ పంచాయితీ గా గుర్తించుచూ రూ 50,000 - లు నగదు బహుకరణ ప్రభుత్వం వారి ద్వారా జమ చేయడం జరిగింది .సదరు గోకవరం గ్రామ పంచాయితీ ని మండల స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీ గా గుర్తించుటలో భాగస్వాములైన సర్పంచ్ కొమరం శ్రావణి. పాలక వర్గ సభ్యులు పంచాయితీ కార్యదర్శి టెంకాయల శ్రీనివాస్ సిబ్బందికి అభినందనలు తెలియజేయుచూ ఈ విజయానికి దోహద పడిన అన్ని రకాలుగా అభివృద్ధికి సహకరించిన జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు హృదయ పూర్వక నమస్కారములు తెలిపుతూ ఒక ప్రకటనలో ఎంపీడీవో. మూర్తి తెలిపారు

## విప్పర్ల గ్రామం వద్ద పాడైపోయిన కల్వర్టును పునర్నిర్మించాలని కలెక్టర్‌కు వినతి: డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 17. (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు రొంపిచర్ల మండలంలోని విప్పర్ల గ్రామం వద్ద పగిలిపోయిన కల్వర్టు పునర్నిర్మాణం,టిడ్కో లబ్ధిదారులకు గృహాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ....రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామం దగ్గర కల్వర్టు పగిలిపోయి మురుగు నీరు పరిసర ప్రాంత పల్లెల్లోకి ప్రవహిస్తుందన్నారు.ఈ మురుగు నీరు పల్లెల్లో ప్రవహించడం వల్ల ప్రజలు దుర్వాసన,దోమల వలన ఇబ్బంది పడుతున్నారని డెంగ్యూ మలేరియా లాంటి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని డా. చదలవాడ తెలిపారు.ప్రజా సమస్యల పై ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీ నేతగా నేను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి కల్వర్టు పునర్నిర్మాణం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ ను కోరామన్నారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో 1504 మంది టిడ్కో గృహాల జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు.నాలుగేళ్ల వైసీపీ పాలనలో టిడ్కో గృహ లబ్ధిదారుల వివరాలు ఎన్నోసార్లు మార్పులు,చేర్పులు చేర్చారని అనర్హులైన వైసీపీ కార్యకర్తలను అర్హుల జాబితాలో చేర్చారని డా.చదలవాడ మండిపడ్డారు. టిట్కో గృహాల్లో వైసీపీ నేతల అవినీతి,అక్రమాల పై అర్హులైన లబ్ధిదారులతో కలిసి కోర్టులో పిటిషన్ వేసామని న్యాయస్థానం 2018లో విడుదల చేసిన జాబితానే అసలు జాబితాగా గుర్తించి వారికే గృహాలు మంజూరు చేయాలని తీర్పునిచ్చిందన్నారు.కోర్టు తీర్పును అనుసరించి పాత లబ్ధిదారులకు వెంటనే గృహాలు కేటాయించాలని డా.చదలవాడ అరవింద బాబు కలెక్టర్ ను కోరమన్నారు.పాత లబ్ధిదారులు ఎవరైనా వారి దగ్గర ఉన్న ఆధారాలు తీసుకుని వచ్చి పార్టీ కార్యాలయంలో కలిస్తే వారికి రావాల్సిన 25 వేల రూపాయలు ఇప్పిస్తామని,వారికి మంజూరైన గృహాన్ని కోర్టు ద్వారా అప్పగించేలా చూసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడియం కోటి సుబ్బారావు,మాబు,నాగూర్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ మేళాకు విశేష స్పందన




కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యం లో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల లో మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ , నగర మేయర్ బి.వై రామయ్యా ఈ జాబ్ మేళా నందు గ్రీన్ టెక్, హెటిరో డ్రగ్స్, జియో మార్ట్, వై ఎస్ కే ఇన్ఫోటెక్, సుకృతి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బి.ఎం.ఎస్. సెక్యూరిటీస్, ముత్తూట్ ఫైనాన్స్, శ్రీ రామ్ ఫైనాన్స్, ఫార్చ్యూన్ అసోసియేట్స్, హీల్ మై ఫ్యామిలీ, టెలి పెర్ఫార్మెన్స్, నవభారత్ ఫర్టిలైజర్స్, ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్, మరియు వివిధ కంపెనీల ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 914 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. వీరిలో 232 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని జిల్లా గ్రామీణ అభివృద్ధి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకట సుబ్బయ్య , మరియు జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ పి. సోమశివారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డా. ఇందిరా శాంతి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ వి. శ్రీకాంత రెడ్డి , మరియు సీడ్ఆప్ జిల్లా మేనేజర్ శ్రీ కిరణ్ మరియు కె.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల సిబ్బంది, మరియు నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యసాధన తో కృషి చేయాలి




నూజివీడు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రాథమిక విద్యా స్థాయిలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని అందుకోసం కృషి చేయాలని ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ శ్రీనివాస్ సూచించారు. నూజివీడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బాలుర హై స్కూల్ ఆవరణములో ఉన్న ప్రధమశ్రేణి గ్రంథాలయ శాఖలో సమ్మర్ క్యాంప్ పేరిట వేసవి శిక్షణ తరగతులు బుధవారం నాటికి పదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వేసవి సెలవులను వృధా చేయకుండా గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను వినియోగించుకోవాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, పెద్దల సలహాలు సూచనల మేరకు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం నిత్యం కృషి చేయాలని సూచించారు. అనవసరంగా వేసవిలో ఆరుబయట తిరిగితే అనారోగ్యం ఏర్పడుతుందని, పెద్దల సహాయ సహకారాలతో గ్రంథాలయాలకు చేరుకొని వేసవి శిక్షణ తరగతులు పొందాలన్నారు. ప్రముఖ కవి ఈమని శేషయ్య మాట్లాడుతూ ఎంతో గొప్ప చరిత్ర కలిగిన ఇక్కడి గ్రంథాలయంలో ఎందరివో విజయ గాథలు, నీతి కథలు, చరిత్ర, పోరాటాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో అదనపు విజ్ఞానం కోసం ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు రావాలన్నారు. లైబ్రేరియన్ బిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతల ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం చల్లని వాతావరణం ఏర్పాటు చేశామన్నారు. ఆడుతూ పాడుతూ కథలు వింటూ ఇష్టమైన పుస్తకాలను చదువుతూ ప్రపంచ విజ్ఞానాన్ని పొందాలని సూచించారు. సమ్మర్ క్యాంపులకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆటలు పాటలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది నాగలక్ష్మి, యశ్వంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ వితరణగా అందించిన టిడిపి నాయకులు

నూజివీడు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి (వికలాంగులకు) తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు మండలం మర్రిబంధం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్, ఖాజాబీ కుమారుడు అంగవైకల్యంతో నడవలేని పరిస్థితిలో ఉండటంతో అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమరెడ్డి నాగరాజు, సంసారపు భాస్కరరావు, వజ్జా రాము, కన్నికంటి పెరుమాళ్ళు(బాబు), ఏనుగు గణేష్, కన్నికంటి రుష్యరావు లు తమ దాతృగుణాన్ని చాటుకుని ముందుకు వచ్చి వీల్ చైర్ ను వితరణగా బుధవారం ముద్దరబోయిన చేతుల మీదగా అతనికి అందించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో వారికి పూర్తిగా న్యాయం జరగడం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి సహాయం చేసేందుకు స్థానిక గ్రామస్తులు ముందుగా రావడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు, అందాల్సిన సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, మండల క్లస్టర్ ఇన్చార్జి సత్యనారాయణ(నాని),గోగినేని మధు కిరణ్, యనమందల దాసు, కనికంటి శ్రీనివాసరావు, వజ్జ భరత్,అవిర్నేని పద్మాకర్ రావు, సిద్దయ్య, షేక్ సుభాని,శివ, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీతో రైతులను ఆదుకోండి




నూజివీడు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: రుణమాఫీ పథకం ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నష్టాలపాలైన రైతాంగాన్ని ఆదుకోవాలని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ క్రాప్ ఆధారంగా చేసుకుని అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి, మొక్కజొన్న, మిర్చి, అరటి, పొగాకు, కూరగాయల రైతులకు రుణమాఫీ ప్రవేశ పెట్టాలన్నారు. వాస్తవంగా ఈక్రాప్ ఆధారంగా పంట రుణాలను అమలు చేస్తున్న నేపథ్యంలో బ్యాంకులు విధిగా బీమాను కట్టించుకుంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ%శీ% సక్రమంగా బీమా ప్రీమియంలు చెల్లించినట్లయితే రైతు రుణమాఫీ ప్రభుత్వానికి అంత భారం కాదనే విషయాన్ని గ్రహించాలన్నారు. నిజంగా జగన్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అయితే తక్షణం రుణమాఫీ ప్రవేశ పెట్టాలని ఈ సందర్భంగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన నూజివీడు మామిడి దేశ, విదేశాల్లో ఎగుమతి అవుతుందని చెప్పే స్థానిక ప్రజాప్రతినిధులు నేటి మామిడి రైతు దుస్థితిని గుర్తించి అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వానికి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతు సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక శాసనసభ్యులు అసెంబ్లీలో మామిడి రైతుకు ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకుంటారని, ఒకవేళ రైతును ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే అది స్థానిక ప్రజాప్రతినిధుల వైఫల్యం కూడా అవుతుందని గుర్తుంచుకోవాలన్నారు. రైతులు పంటను కోసి మార్కెట్ కు తరలిస్తున్న క్రమంలో కోతకులి, రవాణా ఖర్చులు సైతం రైతు జేబు నుంచే చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మార్కెట్ కి తరలించి నష్టపోయే కంటే, ప్రజలకు ఉచితంగా పంచి పెడితే బాగుంటుందని ఆలోచనలో రైతులు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు నూజివీడు ప్రాంతంలో రైతులు పంచి పెడుతున్నా ఈ ప్రభుత్వానికి, స్థానిక ప్రతినిధులకు రైతు సమస్యలపై జ్ఞానోదయం కాకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్.. ఆటో యూనియన్ నాయకులతో సమావేశం


గోకవరం ప్రజాపాలన మే 17 : మండల కేంద్రమైన గోకవరంలో ఆర్టీసీ ఆదాయానికి గండికొడుతున్న ప్రైవేట్ వాహనాల యూనియన్ నాయకులు, డ్రైవర్స్ తో ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రామన్న సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ... ఆటోలు, ప్రవేటు వాహనాలు బస్టాండ్ కు రెండు కిలోమీటర్లు దూరంగా పెట్టుకుని మీ వ్యాపారాలు చేసుకోవాలని, ప్రతీ రోజు బ్రేక్ ఇన్స్పెక్టర్ వారితో చెకింగ్ ఉ ంటుందని దానికీ మీరు బాధ్యులు కావద్దు తెలియజేశారు.ప్రతీరోజూ డిపో పరిధిలో తమ సిబ్బందితో బస్టాండ్ బయట పరిరక్షణ చేస్తున్నారని వారితో ఏటువంటి వాగ్వివాదం పెట్టుకోవద్దు అని తెలిపారు. అందరూ సహకరించాలనీ కోరారు. ఈ సమావేశంలో డిపో సూపర్డెంటెంట్ అడ్డాల అప్పారావు టి ఐ జి.కృష్ణ, డిపో యూనియన్ నాయకులు పైడిమళ్ళ లక్ష్మణ్ రావు, ప్రగడ ప్రసాద్, నల్లా సత్తిబాబు, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్,మరియు వారి సంఘసభ్యులు పాల్గొన్నారు.

## పేదలను మోసం చేస్తున్న ప్రభుత్వంపై బిజెపి చార్జ్ షీట్



కాకినాడ, ప్రజా పాలన ప్రతినిధి మే 17: ప్రజలను మభ్యపెట్టి వైసిపి పార్టీ అధికారంలోకి రాగానే ఎలాంటి సంక్షేమాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని దానిపై కాకినాడ రూరల్ పోలీస్ స్టేషన్లో చార్జ్ షీట్ కంప్లైంట్ ఇచ్చామని బిజెపి రాష్ట్ర కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు చెప్పారు. కాకినాడ రూరల్ సీఐ కె శ్రీనివాస్కు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై చార్జ్ షీట్ నమోదు చేయాలని అభియోగ పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వేటుకూరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏవి కూడా నెరవేర్చలేదని, ఉచితంగా ఇవ్వాల్సిన జగనన్న గృహాలు కూడా డబ్బులు తీసుకుని ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇసుక మాఫియా, మట్టి మాఫియా ఎక్కువయ్యాయని వేటుకూరి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, కవికొండల భీమశేఖర్, పెండెం బాబ్జి, గూటూరి పద్మ, పితాని లీలా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఈ చలానాలు తప్పనిసరిగా చెల్లించాలి: అర్బన్ సీఐ బాబి



పొన్నూరు మే17( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో బుధవారం అర్బన్ సీఐ బాబి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలకు ఎటువంటి పత్రాలు లేని చోదకులకు అపరాధ రుసుం విధించారు. గతంలో ఈ చలానాల ద్వారా నగదు చెల్లించని వారు తప్పనిసరిగా ఈ చలానాలు చెల్లించాలని ఆదేశించారు. లేనిచో వాహనాలు సీజ్ చేయబడును ఆయన హెచ్చరించారు. అలానే వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.

# మండల పరిషత్ సమావేశంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి... ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరం ప్రజా పాలన మే 17: మండల పరిషత్ బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలి. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అధికారులకు సూచించారు. రైతులు తీసుకోవలసిన సలహాలు సూచనలు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు పరిధిలోని రైతులతో సమావేశాలు నిర్వహించడం లేదని వైసిపి మండల కన్వీనర్ పాటీ రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సుమారు 150 మందికి ఇచ్చిన సర్వే నెంబరు 158 లో ఇళ్ల స్థలాలులో లేఅవుట్ లో మట్టి తోలి చదును చేయించారు. పాత పట్టాదారులకే



ఆ స్థలాలు ఇప్పించాలని రెవిన్యూ అధికారులను పాటీ రాంబాబు కోరారు . తడిచిన వరీ ధాన్యము మొక్కజొన్న తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా. నాణ్యత గల మొక్కజొన్న వరీ ధాన్యము మాత్రమే కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారనిరైతులు తమ పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించినప్పుడు వాహనాలకు రవాణా ఖర్చులు ఇవ్వడం లేదన్నారు. రంపయర్రంపాలెం గ్రామంలో ఇటీవల జగనన్న ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు కోర్టు వివాదంలో ఉన్నాయని ఇళ్ల స్థలాల మధ్య నోటీస్ ఫ్లెక్సీలు పెట్టారు. దీని పై స్థానిక రెవెన్యూ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెబుతున్న. ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు అని పాటి రాంబాబు ఆరోపించారు అలాగే 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు లేఅవుట్ ని మట్టి తోలి చదును చేయించారు పాత పట్టాదారులకే ఆ స్థలాలు ఇప్పించాలని రెవిన్యూ అధికారులను పాటీ రాంబాబు కోరారు . ఇటీవల జరిగిన భూములపై రీ సర్వే సక్రమంగా చెయ్యాలని రైతులకు ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్నారు ఈ విషయమై రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ భూ సర్వే పూర్తయిన రెండు రోజులలో సర్వే కాగితాలు రైతులకు ఇస్తామన్నారు. అదేవిధంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రాధన్యత ఇవ్వాలని మండల వైసీపీ కన్వీన పాటి రాంబాబు అన్నారు . పశు వైద్య అధికారి మాట్లాడుతూ మనుషులకు మాదిరిగానే పశువులకు కూడా ఎమర్జెన్సీ సర్వీస్ ఉందని రైతులు ఎవరైనా 1962 నెంబర్ కు ఫోన్ చేసినట్లయితే ఎమర్జెన్సీ వాహనం వచ్చి పశువులకు చికిత్స చేస్తారని తెలిపారు. వెలుగు నమాఖ్య అధికారి మాట్లాడుతూ మండలంలో 1800 మహిళా సంఘాలు ఉన్నాయని వాటిలో 1460 సంఘాలకు మాత్రమే ఆసరా సొమ్ము వచ్చిందని మిగిలిన సంఘాలకు నెల ఆఖరుకి వస్తుందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని బడ్జెట్ వివరాలను ఈ సమావేశం తెలియజేశారు 23. 24 సంవత్సరనికి 193 కోట్ల 29 లక్షల 41 వేల 8 వందల రూ.లు రాబడి ఉందని, ఈ సంవత్సరమునకే 193 కోట్ల 26 లక్షల 70 వేల 985 రూ.లు ఖర్చు ఉందని 23-24 సంవత్సరానికి 2 లక్షల 70 వేల 870 రూ.లు మిగులు బడ్జెట్ గా ఉందని ఎంపీడీవో తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, కోట సత్యవతి, కొత్తపల్లి బాబి,వైస్ మడికి మైనర్ బాబు గోవాడ అప్పారావు , తోలేటి రమ్యశ్రీ ప్రసాద్, కో ఆప్షన్ నెంబర్ షేక్ మిరాభి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అంబటి రజని, వ్యవసాయ శాఖ అధికారి రాజేశ్వరి పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బాపట్ల అక్రమ ఇసుకను ఆపేదెవరు..?



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 17: గతంలో బాపట్ల గురించి చెప్పుకోదగినవి ఏమైనా ఉన్నాయంటే విద్యా రంగం సూర్య లంక బీచ్ తప్పితే మరేమి కనపడేవి కాదు కానీ ఇప్పుడు గర్వంగా చెప్పుకోవడానికి బాపట్ల జిల్లా,మెడికల్ కాలేజ్,నర్సింగ్ కాలేజి,నాలుగు లైన్ల బైపాస్,100 అడుగుల కర్లపాలెం టు చీరాల జిబిసి రోడ్డు ఉన్నాయి, అయితే కొంతకాలం క్రితం బాపట్ల జిల్లా అభివృద్ధికి దోహదపడే బైపాస్ పనులు కొంత కాలం ఆగిపోయాయి అలాగే మెడికల్ కాలేజీ పనులు ప్రారంభం కాలేదు దీనికి కారణం ఇసుక లోటు, దీన్ని అధిగమించడానికి త్వరగా బైపాస్ పనులు పూర్తి చేయడానికి బాపట్ల శాసనసభ్యులు కోన.రఘుపతి చొరవ తీసుకొని ఊరి చివర ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగని ప్రాంతంలో వ్యవసాయం చేయని భూముల్లో ఇసుక తవ్వకాలకు మైనింగ్ శాఖ నుండి అనుమతులు ఇప్పించటం వలన బైపాస్ పనులు వేగవంతంగా జరుగుచు త్వరలో పూర్తి అయ్యే దశకు వచ్చాయి, అలాగే మెడికల్ కాలేజీకి కూడా ఇసుక అవసరం ఉండటంతో అందుకు కూడ మైనింగ్ శాఖ నుండి అనుమతులు తీసుకొని కేవలం మెడికల్ కాలేజీకి మాత్రమే ఇసుక సరఫరా చేసుకునే విధంగా అధికారులు అనుమతులు మంజూరు చేయడం జరిగింది కానీ స్వలాభం,ధనాశతో కూడిన కొంతమంది ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు, మెడికల్ కాలేజీకి వెళ్లవలసిన ఇసుకను ప్రైవేట్ వెంచర్లకు బడ బాబుల అపార్ట్మెంట్ల నిర్మాణాలకు అక్రమంగా తరలిస్తున్నారు, పేదవారు జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు జరుపుకునేవారు ఇసుక కావాలని అడిగితే 10,000 కు తక్కువకు పోయమని తమ ఇసుక బంగారం అని ఇసుక కావాలి అంటే 10000 ఇవ్వాల్సిందే నని వసూలు చేస్తున్నారు, ప్రైవేట్ వెంచర్లకు ఏడు వేల నుండి 9వేల లోపు తక్కువ కి తోలుతూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారు, బాపట్ల పట్టణంలో కాని రూరల్ లో కాని రియల్ ఎస్టేట్ వెంచర్లకు మెరక నిమిత్తం ఇసుక తోలాలంటే వీరు మాత్రమే తోలాలి, మైనింగ్ అనుమతులు అయిపోయినా కూడా ఎటువంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలించటం జరిగింది,కొన్ని వేల టిప్పర్ల ఇసుక లోడ్లు అక్రమంగా తరలించారు అంటే దీనిలో వారి ఆదాయం ఎంత ఉంటుందో ఊహించవచ్చు, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని ప్రశ్నిస్తే తనకు ఎటువంటి సంబంధం లేదని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి క్వారీ అని శాసనసభ్యుని పిఎ అంతా చూసుకుంటారని తాను కేవలం మధ్యవర్తిని మాత్రమే అని అంటున్నారు, మైనింగ్ అనుమతులు ఆగిపోయి మరల ఇచ్చారు అంటూ ఇసుక తవ్వకాలు ప్రారంభించి పగటి పూట మెడికల్ కాలేజీకి ఇసుక తరలిస్తూ రాత్రి వేళల్లో బైపాస్ పక్కన వెంచెర్లకు తరలిస్తున్నారు,ఇది ఇలాగే కొనసాగితే బాపట్ల మెుత్తం గుంటలు చెరువులు రియల్ ఎస్టేట్ వెంచర్లు మాత్రమే మిగులుతాయి పంట పొలాలు కనపడవు,దీనిని అరికట్టకపోతే మెడికల్ కాలేజీకి నిర్మాణ పనులకు ఇసుక కొరత ఏర్పడి కాలేజీ పనులు ఆగిపోయే పరిస్థితి లేకపోలేదు,ఇసుక తవ్వకాలు చేసిన చోట్ల పెద్ద పెద్ద చెరువులు ఏర్పడినవి ఒక్కొక్క చెరువు లోతు కనీసం 20 అడుగులు ఉంటుంది ఆ చెరువుల్లో చేపలు పెంచుతున్న నిర్వహకులు చెరువు చుట్టూ ఎటువంటి భద్రతా చర్యలు ఏర్పాటు చేయకపోవడం పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది అంత లోతున ఉన్న చెరువుల్లో జంతువులు కానీ చెరువులకు సమీపంలో నివాసం ఉంటున్న గ్రామ ప్రజలు కానీ చిన్న పిల్లలు కానీ వాటిలో పడితే ప్రాణాలు దక్కించుకునె అవకాశమే లేదు అధికారులు లంచాలకు అలవాటు పడి వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వీరి వద్ద నుండి మాముళ్ళు తీసుకుంటూ చోద్యం చూస్తున్నారు,

అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగి సంబంధిత ఇసుక క్వారీలపై ప్రతిష్టమైన దర్యాప్తు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీ నిర్వహిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## దివీస్ లేబొరేటరీస్ క్యాంపస్ సెలక్షన్స్ లో ప్రాధమికంగా 35 మంది ఎంపిక



చీరాల, మే 17, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లో, దివీస్ లేబొరేటరీస్ వారు ఆఫ్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరి వనమా.రామకృష్ణారావు తెలియజేశారు.దివిస్ లేబరేటరీస్ వారి ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలోని రిక్రూట్మెంట్ ఫెసిలిటినందు నిర్వహించినట్లు, కళాశాల ప్రధాన అధ్యాపకులు డా. మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ కు, 60 మంది ఉద్యోగార్థులు హాజరైనట్లు తెలిపారు. దివిస్ లేబరేటరీస్ నుండి హెచ్ ఆర్ విచ్చేశారని తెలిపారు. హెచ్ ఆర్ మాట్లడుతూ, దివిస్ లేబరేటరీస్ లో గల ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగులకు కల్పించే సౌకర్యాలను తెలిపారు. కళాశాలలో జరిగిన మొదటి రౌండ్ ఎంపికలో 35 మంది ఎంపిక కాగా, వీరికి తరువాత ఆన్లైన్లో ఇంటర్వ్యూలను నిర్వహించి తుది ఎంపికలను ఖరారు చేస్తారని తెలిపారు. ఈ క్యాంపస్ సెలక్షన్స్ కి ఎంపికైన విద్యార్థులకు, అర్హత ను బట్టి సంవత్సరానికి రు2.40లక్షల నుండి రు.2.88 లక్షల వార్షిక వేతనము, ఇతర సౌకర్యాలను, దివీస్ లేబొరేటరీస్ అందజేస్తారని, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ యన్. పూర్ణచంద్రరావు తెలిపారు.

## ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను గెలిపించేంతవరకు విశ్రమించే ప్రసక్తే లేదు



వేటపాలెం, మే 17, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యేగా వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ ను, అత్యధిక మెజారిటీతో గెలిపించేంతవరకు, విశ్రమించే ప్రసక్తి లేదని, కఠారి వారి పాలెం, రామాపురం గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మం డలం, కఠారివారిపాలెం, రామాపురం గ్రామాల పెద్దలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, రాజ్యసభ సభ్యులు-రీజనల్ కోఆర్డినేటర్ బీద మస్తాన్‌రావు, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్, నెల్లూరు జిల్లా ఆఫ్కా ప్ చైర్మన్ కొందూరు అనిల్ బాబు లని మర్యాదపూర్వకంగా కలిశారు. వాళ్ళ సమస్యల గురించి తెలియజేస్తూ, గతంలో తాము పడ్డ ఇబ్బంది లు, ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ లు వచ్చిన తర్వాత,ప్రశాంత వాతావరణం నెలకొందని, వివరిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామాల్లో ప్రస్తుతం అభివృద్ధి పనులు, ఎమ్మెల్యే, వైసిపి ఇన్చార్జ్ ల చొరవతో, చాలా బాగా జరుగుతున్నాయని, చిన్న పాటి సమస్యలను పరిష్కరిస్తే జీవితాంతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తామని, కరణం వెంకటేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించేంత వరకు, విశ్రమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆవుల కొండలు, మూర్తి, అంకయ్య, పెద్ద కాపు కటారి వెంకటేశ్వర్లు, చిన్న కాపు కటారి తిరుపతయ్య, మూడో కాపు కొండూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలకు హాజరైన వైసిపి అతిరథ మహారధులు



పర్చూరు, మే 17, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు మండలంలో, జడ్పీటీసీ భవనం శ్రీ లక్ష్మీ- శ్రీనివాసరెడ్డి ల మనవడు అక్షజ్ జన్మదిన వేడుకలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అతిరథ,మహారధులు హాజరయ్యారు.వైసిపి కీలక నేత, మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ తదితర అతిరథ మహారధులు హాజరైయ్యారు. కార్యక్రమంలో పర్చూరు జడ్పీటీసీ, ఎంపీటీసీ లు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, యాతం మేరీబాబు, సునీల్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఇన్చార్జిని కలిసిన ఆరోగ్య శ్రీ స్పెషల్ ఆఫీసర్



చీరాల, మే 17, ప్రజాపాలన : వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబును, స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు, ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ స్పెషల్ ఆఫీసర్ యాదల. అశోక్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేష్ కు పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఇరువురు చర్చించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు, పేదలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా కృషి చేస్తున్న అశోక్ బాబును, వెంకటేష్ అభినందించారు.

## దుర్గమ్మ సన్నిధిలో మంత్రాలయం మఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థరు స్వామీజీ చైర్మన్ కర్నాటి



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి:శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం, మంత్రాలయం మఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థరు స్వామీజీ వారు శ్రీ అమ్మవారి ఆలయంనకు విచ్చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు , ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామిజి వారు శ్రీ అమ్మవారిని దర్శనము చేసుకొని, పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి స్వామివారికి వస్త్రములు సమర్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరము ఆలయ వేద పండితులు, అర్చకుల వారు స్వామీజీ వారికి వేదస్వస్తి పలికారు. అనంతరం ఆలయ ట్రస్టుబోర్డ్ ఛైర్మన్ స్వామీజి వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, ప్రసాదములు సమర్పించగా, స్వామీజీ వారు అందరికీ అనుగ్రహభాషణము చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు నంబూరి రవి, దేవిశెట్టి బాలకృష్ణ, బచ్చు మాధవీ కృష్ణ గార్లు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్ లకు "పెన్ " అభినందనలు

**"పెన్ " సంఘ శ్రేయోభిలాషులు, మాకు అత్యంత ఆప్తులు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ గారు, ఎండోమెంట్ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ లను విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమహాలక్ష్మీ యజ్ఞం సందర్భంగా సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మునుపెన్నడూ లేనివిధంగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వైభవోపేతంగా శ్రీ మహాలక్ష్మి యజ్ఞ మహోత్సవం విజయవంతంగా నిర్వహిస్తున్న సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్ )నేతలు బడే ప్రభాకర్, బండ్రెడ్డి కిషోర్ కుమార్, టీవి రంగారావు లు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం చేసిన జగన్ మోహన్ రెడ్డికి కృత్ఞతలు తెలిపిన మైనారిటీలు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ పంజా సెంటర్ వద్ద. షాజహూర్ ముసాఫిర్ ఖానా నందు ఎన్టీఆర్ జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్తున్నటువంటి మైనారిటీ సోదరులకు వాక్సినేషన్ మరియు యాత్ర యొక్క నియమ నిబంధనలు తెలిపేందుకు రాష్ట్ర హజ్ కమిటీ వారు ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నాడు ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ షేక్ గౌస్ లాజాం, ఎన్టీఆర్ జిల్లా వై యస్ ఆర్ సిపి అధ్యక్షులు, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు ఎండి రుహుల్లా , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,.ముఖ్యఅథిథులుగా పాల్గొని ముందుగా జగన్ మోహన్ రెడ్డి. చిత్రపటానికి పాలాభిషేకం చేసారు అనంతరం ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృత్ఞతలు తెలుపుతూ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మైనారిటీల పక్షపాతి జగన్ మోహన్ రెడ్డి ని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు గన్నవరం నుండి బయలుదేరు 18వందల 13 మంది యాత్రికులకు అదనంగా పదే 14 కోట్ల 51 లక్ష రూపాయల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రత్యేక ఆర్థిక సహాయం కింద ప్రతి యొక్క యాత్రికుల అకౌంట్లో నేరుగా జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఎన్టీఆర్ జిల్లా మైనారిటీల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు దేశంలో ఏ రాష్ట్రం చేయనటువంటి ఆర్థిక సహాయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేశారని తెలిపారు. పవిత్ర హజ్ యాత్రను కూడా ప్రతిపక్షాలు రాజకీయం చేయడం హేయం అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్ , కార్పొరేటర్లు అబ్దుల్ అర్షద్ అకీబ్, షైక్ రహమతున్నీసా , ఇర్ఫాన్ , జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు షకీల్ , యూనస్, హబీబుల్లా , అబ్దుల్ నజీర్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీం తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ స్వరూపానంద స్వామిని కలిసిన.. మల్లాది విష్ణు, వెల్లంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ మానవ జీవితాన్ని పరిపూర్ణం చేసుకునే అవకాశం ఒక్క ఆధ్యాత్మికతతోనే,లభిస్తుందని, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి మహాస్వామిని బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. సున్నపుబట్టీల సెంటర్ లోని ఒక ప్రైవేట్ నివాసంలో బస చేసిన స్వామీజిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. స్వామిజీని దర్శించుకోవడంమహాభాగ్యమని మల్లాది విష్ణు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం విశాఖ శ్రీ శారదాపీఠం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా కొనియాడారు. శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదని.. పీఠం ద్వారా సమాజ సేవలో తరిస్తున్నారని కొనియాడారు. స్వామిజీని కలిసిన వారిలో పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస రావు, కర్నాటి రాంబాబు ఉన్నారు.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎవరినీ ఉపేక్షించను: చంద్రబాబు

అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: నంద్యాలలో 'యువగళం' పాదయాత్ర సందర్భంగా టిడిపిలోని ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్నఘర్షణ ఘటనపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిం చిన ఆయన.. సీనియర్లతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. నంద్యాల ఘర్షణ ఘటనపై సమగ్ర అధ్యయనంతో నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. టిడిపి కార్యక్రమాల్లోకి వైసిపి శ్రేణులు చొరబడి పురిగొలిపే ఘటనలు ఉంటున్నాయని.. అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉంటూ పూర్తి సమన్వయంతో వ్యవహరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.'యువగళం పాదయాత్ర'లో భాగంగా మంగళవారం రాత్రి నంద్యాల నియోజకవర్గంలోనికి నారా లోకేశ్‌కు ప్రవేశించిన నేపథ్యంలో కొత్తపల్లి వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి నేత ఎ.వి.సుబ్బారెడ్డి వర్గాలు స్వాగత ఏర్పాట్లు చేశాయి. అదే సమయంలో ఇరువర్గాల మధ్య తలెత్తిన వాగ్వాదం.. ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో ఎ.వి.సుబ్బారెడ్డిని అఖిలప్రియ వర్గీయుడు కొట్టడం.. ఆయన ముక్కు నుంచి రక్తం కారడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అక్కడే ఉన్న అఖిలప్రియ, ఇతర నాయకులు, పోలీసు అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

# ఖాళీగా ఉన్న స్టేడియం స్థలంలో పేద ప్రజలకు ఇల్లు నిర్మించండి

### వైయస్సార్ పార్టీ కార్యాలయం వేరే చోట నిర్మించుకోండి..



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన మహేష్ మాట్లాడుతూ .రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాఎస్టీ. నా బీసీ నామైనార్టీ.అంటున్నారు కానీ. నాఅనుకున్న వాళ్ళకి న్యాయం చేయటం లేదు. మీడియా ముందు. స్టేజి మీద మీ బిడ్డని అని అంటాడు కానీ ఏ కుటుంబానికి న్యాయం చేసేవని ఏ ఇంటికి బిడ్డ అవుతావు జగన్ చెప్పాలి.. అయ్యా సీఎం జగన్ గారు పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం చేయాలి అనుకుంటే విజయవాడలో సితార జంక్షన్ వద్ద స్టేడియం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న.స్టేడియం కు కేటాయించిన 7 ఎకరాల స్థలంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 5000 మంది పేద సామాన్య వర్గాలకు ప్రజలకు గృహ సముదాయం నిర్మించాలి.. మీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి 2 ఎకరాలు. స్థలం ఆఫీస్ నిర్మాణం ..పేద సామాన్య ప్రజలకు 1 సెంటులో ఇల్లు. ఇదెక్కడి న్యాయం.. మీ పార్టీ కోసం కేటాయించిన స్థలంలో పేద మధ్యతరగతి కుటుంబానికి వెళ్లి నిర్మించి మధ్యతరగతి కుటుంబాలు నాదుకోవాల్సిందిగా..వైసిపి కార్యాలయాన్ని వెలగలేరు, కంభంపాడు, సున్నంపాడు, వెదురుపావులూరు లో రెండు ఎకరాల కాపోతే 10 ఎకరాల్లో మీ పార్టీ కార్యాలయం నిర్మించుకోవాలని జనసేన పార్టీ నాయకుడు పోతిన మహేష్ డిమాండ్ చేశాడు.. సితార జంక్షన్లో.వైసిపి కార్యాలయం కేటాయించిన రెండు ఎకరాల స్థలం ముసుగులో 200 కోట్ల రూపాయల కబ్జాకు ప్రయత్నం. చేస్తున్న మేం పార్టీ నాయకులకు తగ్గిన గుణపాఠం చెప్పండి.

## కాసులకు కక్కుర్తి పడుతున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి

### ఏ.ఐ.ఎస్.ఏ నాయకులు పుల్లల రేవు మంజునాథ్



అనంతపురంప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అనుమతులు లేకుండా నడుపుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని. అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించిన ఏ.ఐ.ఎస్.ఏ నాయకులు మంజునాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ముందస్తు అడ్మిషన్లు నిర్వహించరాదని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ ఆ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా తుంగలో తొక్కుతూ విద్యాసంస్థల యాజమాన్యులు ముందస్తుగా అడ్మిషన్లు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. గ్రూపుల పేర్లతో విద్యార్థుల నుండి లక్షలు వసూలు చేస్తున్నారన్నారు జిల్లా విద్యాశాఖ అధికారులకు అడ్మిషన్ పేపర్లు మరియు విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను ఆధారాలతో పట్టించినా కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు నోటీసులకు మాత్రమే పరిమితమయ్యారన్నారు విద్యాసంస్థలను సీజ్ చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఓను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లోకేష్, పవన్,శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం చేద్దాం.. బీపి ని అదుపులో ఉంచుదాం!

### ప్రపంచ రక్తపోటు దినోత్సవ సందర్భంగా డాక్టర్ సిరాజ్ ఉద్దీన్ పిలుపు



నల్లజర్ల:ప్రజాపాలన ప్రతినిధి: ధ్యానం చేద్దాం..కోపాన్ని తగ్గించుకుందాం... హాయిగా నవ్వుదాం.... బీపి ని అదుపులో ఉంచుకుందాం..... ఇదీ ప్రపంచ రక్తపోటు దినోత్సవ నినాదం! బుధవారం వరల్డ్ హైపర్ టెన్షన్ డే ను పురస్కరించుకుని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్ పలు విషయాలను వెల్లడించారు. హై బీపి ని వైద్య పరిభాషలో హైపర్ టెన్షన్ అని పిలుస్తారు. ఎప్పుడైతే బీపి 120/80 ఎం ఎం హెచ్ జి కన్నా అధికంగా వుంటుందో అలాంటి సందర్భాల్లో రక్త పోటు అని పరిగణిస్తారు.

**రక్తపోటు హై బీపి రావడానికి కారణాలు:**

జన్యుపరమైన ఇబ్బంది, ఒత్తిడి ఎక్కువగా వున్న వారికి ఏపినాఫ్రిన్ అనే హార్మోన్ విడుదల అవుతూ ఉంటుంది. ఈ ఏపినాఫ్రిన్ రక్త నాళాలను వెడల్పు తగ్గిస్తూ వుంటుంది. దీని వలన రక్తపోటు వచ్చే అవకాశం ఉంటుంది. సోడియం ఎక్కువగా వున్న పచ్చళ్ళు, ఉప్పు లాంటి పదార్థాలు ఎక్కువగా తీసుకున్నా కూడా రక్తపోటు వస్తుంది. సోడియం వలన రక్తనాళాలు వెడల్పు తగ్గడం అలాగే రక్తం యొక్క వాల్యూం ఎక్కువ అవుతుంది. దీనివల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ అధికంగా అవుతాయి. పొటాషియం లెవెల్స్ తక్కువగా ఉన్నవారికి కూడా బీపి లెవెల్స్ ఎక్కువ అవుతాయి. ఎందుకంటే, పొటాషియం అనేది రక్త నాళాల వెడల్పు పెంచుతుంది. ఎవరికైతే పొటాషియం లెవెల్స్ తగ్గుతాయో అలాంటి వారికి రక్త నాళాల వెడల్పు తక్కువై రక్తపోటు వచ్చే అవకాశం ఉంటుంది.బరువు ఎక్కువగా వున్న వారికి గుండెపైన ఒత్తిడి పెరిగి రక్త పోటు వస్తుంది. ఎక్కువగా మద్యపానం, ధూమపానం చేసేవారికి కూడా బీపి లెవెల్స్ ఎక్కువ అవుతాయి. మద్యపానంలో షుగర్ క్యాలరీస్ ఎక్కువగా వుండటం వల్ల, అలాగే సిగరెట్లలో నికోటిన్ ఎక్కువగా వుండటం వల్ల రక్త నాళాలు వెడల్పు తక్కువై బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ పెరుగుతాయి. గుండె, కిడ్నీ, కాలేయం సంబంధిత ఇబ్బందులు అలాగే సికిల్ సెల్ అనీమియా లాంటి ఇబ్బందులు వున్న వారికి కూడా రక్తపోటు వస్తుంది.

**రక్త పోటు లక్షణాలు:**

రక్త పోటుని సైలెంట్ కిల్లర్ అని కూడా పిలుస్తారు. ఎందుకంటే రక్తపోటు వున్న వారికి ఎక్కువగా ఎటువంటి లక్షణాలు కనపడవు. కానీ, ఎవరికైతే బీ పి లెవెల్స్ అధికంగా పెరుగుతాయో అలాంటి వారిలో మాత్రమే ఈ లక్షణాలు కనిపిస్తాయి.

ముఖ్యంగా, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముక్కులో నుంచి రక్తం కారడం, కళ్ళు తిరగడం, ఛాతీ నొప్పి, మూత్రంలో రక్తం రావడం వంటి లక్షణాలు రక్తపోటు లో కనిపిస్తాయి.

**రక్తపోటు నివారణ చర్యలు:**

సోడియం ఎక్కువగా వున్న ఉప్పు, పచ్చళ్లు, ఆరుబయట ఆహారం తక్కువగా తీసుకోవాలి. పొటాషియం ఎక్కువగా వున్న ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ధూమపానం, మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. శరీర బరువును తగ్గించుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి. ఒత్తిడి వున్న వారికి ధ్యానం చేయడం లాంటివి పాటించడం ద్వారా బ్లడ్ ప్రెషర్ రాకుండా నివారించవచ్చు. అధికంగా రక్తపోటుకు గురవుతున్న వారు అందుబాటులో ఉన్న వైద్యులను తక్షణమే సంప్రదించి సకాలంలో చికిత్స పొందాలని డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్ వివరించారు.

## సచివాలయంను మున్సిపల్ కమిషనర్ జయరాం ఆకస్మిక తనిఖీ



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: నగర పంచాయత్ పరిధిలోని 06 వ సచివాలయమును ది.17.05.2023 వ తేదీన బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ జయరాం ఆకస్మిక తనిఖీ చేయుట జరిగినది. సదరు తనిఖీ నందు సచివాలయమునకు సర్వీసెస్ కొరకు వచ్చినటువంటి ప్రజలను సచివాలయములో జరుగుతున్న పనులకు సంతృప్తిగా ఉన్నారా లేక ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది అందరూ విధుల పట్ల అప్రమత్తముగా వుండి, ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలని తెలిపారు. ప్రతి క్లస్టర్ లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. సచివాలయ సెక్రెటరీల మూవ్మెంట్ రిజిస్టర్లు, సంక్షేమ పథకాల జాబితాలను పరిశీలించారు. రికార్డ్స్ సక్రమముగా ఉంచవలసినదిగా, మరియు సచివాలయము నందు సర్వీసెస్ కొరకు కట్టిన చలాన అమౌంట్ ను బ్యాంకు నందు జమచేయవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరగా బిల్లులు చెల్లించాలని అధికారులకు వినతి

### కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని




పామూరు ప్రజాపాలన ప్రతినిధి: :2018-2019 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఆర్థిక నిధులకు సంబంధించి చెత్త నుండి తయారు చెత్త తయారీ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని దానికి సంబంధించిన బిల్లుల బకాయిలు ఇంతవరకు చెల్లింపులు జరగలేదని ఎన్నిసార్లు అధికారులకు, గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ గారికి విన్నవించుకున్న ఫలితం శూన్యమని, విధి లేని పరిస్థితులలో హైకోర్టును ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వాపోయారు. సంబంధిత అధికారులు చెత్త సంపద తయారీ కేంద్రం బిల్లులు మంజూరు చేయాలని ఇప్పటికే ఆనాటి స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శి మెమోరాండం ఇచ్చారని అధికారులకు ఆ మెమోరాండాన్ని సమర్పించడం జరిగిందని, అయినను ఎటువంటి చెల్లింపులు జరగలేదని, దారపనేని తెలిపారు.

## పచ్చావ వెంగయ్యను పరామర్శించిన దారపనేని, బైరెడ్డి



పామూరు : ప్రజాపాలన ప్రతినిధి: పామూరు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సీనియర్ నాయకులు పచ్చావా వెంగయ్య ఇటీవల ద్విచక్ర వాహనంలో ప్రమాదానికి గురై మెరుగైన వైద్య సేవలు పొంది స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి బుధవారము వెంగయ్య నివాసంలో పరామర్శించారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండటానికి కృషి చేయాలని వైద్యులు ప్రతిపాదించిన ఔషధములు తీసుకుంటూ గ్రామంలో జనజీవన స్రవంతిలో పాల్గొంటూ ఉండాలని వారు సూచించారు. గ్రామంలో ఎంతో పెద్దరికంతో అందరినీ మమైకం చేస్తూ గ్రామ అభివృద్ధికి మీరు చేస్తున్న సేవలు అజరామరమని, దేవస్థానాలకు, దైవ కార్యక్రమాలకు మీ విశిష్ట సేవలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. పచ్చావ వెంగయ్య గ్రామంలో అన్ని వర్గాల వారితో సన్నిహితంగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని, అందరి మన్ననలు పొందుతున్నారని దారపనేని, బైరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పచ్చావ వెంగయ్య త్వరలో గ్రామంలో జరిగే దైవచింతన కార్యక్రమాలలో పాల్గొంటానని గ్రామాభివృద్ధికి గ్రామస్తులతో కలిసి పాలుపంచుకుంటానని తెలిపారు.

## బంజారా బజరంగీ భేరి



టీ నర్సాపురం:ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా పురం గ్రామం నందు భూక్యా గోపయ్య సక్రమ ఫౌండేషన్ మరియు బంజారా బజరంగీ భేరి కమిటీలు సంయుక్తంగా భూక్యా వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు, మరియు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వడదెబ్బ తగలకుండా మజ్జిగను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశావత్ వెంకట్. భూక్యా సత్తిబాబు, జరభల చిన్నా రావు,ధరావతు రవి,భూక్యా శ్రీనివాస్, లావుడియా రవి, లావుడియా నాగ. భూక్యా నాగప్రసాద్. భూక్యా రామలక్ష్మి,భూక్యా తేజ,భూక్యా హిము జరబలగాంధీ,పొడేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# చెత్త నిర్ణయంతో విరూపాక్ష రికార్డ్ మిస్



సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ నటించిన తాజా చిత్రమే 'విరూపాక్ష'. హర్రర్ థ్రిల్లర్ జోనర్లో కార్తీక్ దండు అనే కొత్త దర్శకుడు తెరకెక్కించిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీనికి ఆరంభంలోనే మంచి టాక్ రావడంతో ప్రేక్షకుల నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. దీంతో ఈ మూవీ వారంలోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్ను సైతం చేరుకుని హిట్ అయింది.'విరూపాక్ష' మూవీ ప్రస్తుతం నాలుగో వారం కూడా విజయవంతంగా ప్రదర్శితం అవుతోంది. ఇప్పుడు కూడా ఈ చిత్రానికి రోజుకు రూ. 20 లక్షలు షేర్ తగ్గకుండా వసూళ్లు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సినిమాను ఓటీటీలోకి విడుదల చేయబోతున్నారు. మే 21వ తేదీ నుంచి దీన్ని నెట్ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ చేస్తున్నారు. దీనిపై సదరు సంస్థ ప్రకటన కూడా వదిలింది.సాయి ధరమ్ తేజ్ నటించిన 'విరూపాక్ష' మూవీ విషయంలో ఆరంభం నుంచి అంతా మంచే జరిగింది. కానీ ఓటీటీ స్ట్రీమింగ్ విషయంలో మాత్రం నిర్మాతలు తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతోన్నాయి. దీనికి కారణం ఈ సినిమా ఇప్పటికీ మంచిగానే ప్రదర్శితం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఓటీటీలోకి తీసుకు రావడం చెత్త నిర్ణయం అని అంటున్నారు. అంతేకాదు 'విరూపాక్ష' చిత్రం ఇప్పటి వరకూ రూ. 95 కోట్లు వరకూ గ్రాస్ను వసూలు చేసింది. ఇది మరో వారం పది రోజులు థియేటర్లలో ఆడి ఉంటే వంద కోట్ల మార్కును చేరుకునేది. అదే జరిగితే సాయి ధరమ్ తేజ్ కెరీర్లో టాప్ రికార్డు వచ్చేది. కానీ ఇప్పుడు ఈ సినిమాను ఓటీటీలోకి విడుదల చేయడం వల్ల గొప్ప రికార్డు కూడా మిస్సైందని ఫ్యాన్స్ నిర్మాతలను ఏకిపారేస్తున్నారు. ఒక్క 'విరూపాక్ష' విషయంలోనే ఇలా జరగలేదు. ఈ మధ్య కాలంలో తెలుగులో వచ్చిన చాలా మంచి మంచి చిత్రాలు కూడా థియేటర్లలో మంచి రన్ ఉండగానే డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకున్నాయి. నిర్మాతలు ఓటీటీ సంస్థ నుంచి వచ్చిన భారీ డీల్స్కు కక్కుర్తి పడడం వల్లే సినిమాలు ఇలా ముందుగా స్ట్రీమింగ్ చేసుకుంటోన్నాయి. దీనివల్ల కలెక్షన్లు రికార్డులపై ఇలాగే ప్రభావం పడుతుందని చెప్పుకోవచ్చు.

# సూపర్ స్ట్రాంగ్ గా "ది కేరళ స్టోరీ"




దేశ వ్యాప్తంగా ది కేరళ స్టోరీ చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. చిన్న సినిమాగా థియేటర్ల లోకి వచ్చిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం వర్కింగ్ డేస్ లో కూడా అద్భుతమైన వసూళ్లను రాబడుతూ, ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. చిత్రం నిన్న మరో 9.65 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. దీంతో ఈ చిత్రం ఇప్పటి వరకూ 156.6 కోట్ల రూపాయలను వసూలు చేయడం జరిగింది. అయితే బాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలను కూడా బీట్ చేసి టాప్ 5 లో నిలిచింది. ఈ ఏడాది బాలీవుడ్ బాక్స్ ఆఫీస్ వద్ద పఠాన్ తర్వాత అత్యధిక వసూళ్లను రాబట్టిన చిత్రం గా ది కేరళ స్టోరీ నిలిచింది. రన్ బీర్ కపూర్ తూ జూటి మెయిన్ మక్కర్, కిసి కా భాయ్ కిసి కి జాన్, భోళా చిత్రాలు తర్వాత స్థానం లో ఉన్నాయి. అదా శర్మ, సిద్ది ఇద్నాని కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సుదిప్తో సేన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం లాంగ్ రన్ లో మరింత వసూళ్ళను రాబట్టే అవకాశం ఉంది.

# నేడు రిలీజ్ కానున్న "2018" తెలుగు ట్రైలర్!




ఇటీవల విడుదలైన సర్వైవల్ డ్రామా 2018, మలయాళ సినిమా చరిత్రలో భారీ రికార్డును నెలకొల్పింది. 2018 చిత్రం అత్యంత వేగంగా 100 కోట్ల రూపాయల గ్రాస్ క్లబ్లో చేరిన మలయాళ చిత్రంగా నిలిచింది. ఈ చిత్రం విడుదలైన 11 రోజుల్లోనే ఈ భారీ ఫీట్ని సాధించింది. మోహన్లాల్ యొక్క లూసిఫర్ 12 రోజుల్లో 100 కోట్ల రూపాయలు వసూలు చేసిన రికార్డును అధిగమించింది. 2018 ఆల్ టైమ్ అత్యధిక వసూళ్లు చేసిన మలయాళ సినిమాలలో మూడవది. మోహన్లాల్ యొక్క పులిమురుగన్ రూ. 137.75 కోట్లు, మరియు లూసిఫర్ రూ. 125.10 కోట్ల తర్వాత మాత్రమే ఉంది. ఈ చిత్రం పలు మలయాళం లో కొన్ని చిత్రాలను అధిగమించడం మాత్రమే కాకుండా, సాలిడ్ గా వసూళ్లు రాబడుతూ, సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రం తెలుగు లో రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈ చిత్రం ట్రైలర్ ను రేపు సాయంత్రం 6 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. 2018 సంవత్సరంలో కేరళ అంతటా అనేక జిల్లాలను ధ్వంసం చేసిన వినాశకరమైన వరదల ఆధారంగా రూపొందించబడింది. వేలాది మంది బాధితులను రక్షించడంలో పౌరులు మరియు ప్రభుత్వ అధికారుల సాహసోపేతమైన ప్రయత్నాలు మరియు త్యాగాలను ఈ సినిమా ప్రదర్శిస్తుంది. టోవినో థామస్, కుంచాకో బోబన్, ఆసిఫ్ అలీ, వినీత్ శ్రీనివాసన్, లాల్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి జూడ్ ఆంథని జోసెఫ్ దర్శకత్వం వహించారు.

# టాలీవుడ్ హీరోల బాలీవుడ్ సెంటిమెంట్ ని డార్లింగ్ బ్రేక్ చేస్తాడా?



టాలీవుడ్ హీరోల బాలీవుడ్ సెంటిమెంట్ ని డార్లింగ్ ప్రభాస్ బ్రేక్ చేస్తారా? కొన్ని దశాబ్ధాలుగా టాలీవుడ్ హీరోలకు ఎదురవుతోన్న ఓటీమికి డార్లింగ్ చెక్ పెడతారా? అంతటి సమర్ధడిగా డార్లింగ్ ని భావించొచ్చా? అన్న ప్రశ్నలు ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారాయి. ఇంతకీ ఏంటా? కథ అంటే అసలు వివరాల్లోకి వెళ్లాల్సిందే. తెలుగు చలన చిత్ర పరిశ్రమ నుంచి బాలీవుడ్ లో లాంచ్ అయిహీరోలు ఎంతో మంది ఉన్నారు. కానీ వాళ్లలో ఎవరూ సక్సెస్ కాలేదు. టాలీవుడ్ రేంజ్ లో బాలీవేడ్ లో ఏ ఒక్క హీరో కూడా నిలదొక్కుకోలేదు. చిరంజీవి.. నాగార్జున..వెంకటేష్ తరం నుంచి ఆతర్వాత తరం రామ్ చరణ్ వరకూ బాలీవుడ్ లో చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. స్ట్రెయిట్ హిందీ సినిమాతో అక్కడా మార్కెట్ కోసం ఈ హీరోలంతా తీవ్ర ప్రయత్నాలు చేసినవారే. కానీ ఫలితాలు మాత్రం ఏమంత ఆశాజనకంగా రాలేదు. ఇటీవలే స్టార్ నిర్మాత బెల్లకొండ సురేష్ తనయుడు సాయి శ్రీనివాస్ సైతం ఛత్రపతి రీమేక్ తో బాలీవుడ్ లో లాంచ్ అయ్యాడు. ఆ సినిమాకు 60 కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ ...స్టోరీకి తగ్గ కటౌట్ కావడంతో సక్సెస అవుతాడని అంతా భావించారు. కానీ తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది.అక్కడ రిజల్ట్ చూసిన తర్వాత అనసర ప్రయత్నంగా కనిపించిందని విమర్శకులు భావించారు. బాలీవుడ్ నుంచి ఈ రకమైన విమర్శలకు టాలీవుడ్ హీరోలకు కొత్తేం కాదు. సీనియర్ హీరోలు సైతం ఇలాంటి వాటిని ఫేస్ చేసిన వారే. ఏ పరిశ్రమలోకైనా కొత్త వారు వస్తున్నారంటే? అక్కడంత తొందరగా యాక్సెప్ట్ చేయరు. అందుకు సమయం పడుతుంది. సహనం కావాలి. ఆరకంగా బాలీవుడ్ నుంచి కొన్నేళ్లగా టాలీవుడ్ హీరోలకి సరైన డెబ్యూ సక్సెస్ అక్కడ దక్కలేదు. మరి ఇప్పుడా లెక్కలన్నింటిని డార్లింగ్ ప్రభాస్ సరిచేయాల్సి ఉంది.ఆదిపురుష్ సినిమాతో ప్రభాస్ బాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇదే అతని తొలి హిందీ సినిమా. తెలుగుతో పాటు హిందీలోనూ తె రకెక్కించి రిలీజ్ చేస్తున్నారు. బాహుబలి..సాహో లాంటి సినిమాలు హిందీ మార్కెట్ లో సక్సెస్ అయినా అవి పూర్తిగా తెలుగు చిత్రాలు. అనువాద రూపంలో మాత్రమే హిందీకి వెళ్లాయి. కానీ అదిపురుష్ తొలి హిందీ సినిమా. అందుకే అక్కడ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పాన్ ఇండియాకి కనెక్ట్ అయ్యేలా రామాయణం కథని ఆధారంగా చేసుకున్నారు. తొలుత సినిమాపై కాస్త నెగిటివ్ ప్రచారం వచ్చినా.. ట్రైలర్ వాటన్నింటిని చెరిపేసింది. ఇప్పుడు ఆద్యంతం పాజిటివ్ వైబ్ క్రియేట్ అవుతుంది. ఇంకా మరో రెండు నెల్లో సినిమా ప్రేక్షకుల ముందుకు రావడంతో అభిమానులు అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డార్లింగ్ బాలీవుడ్ ఫ్లాప్ సెంటిమెంట్ ని చేరిపేసి సరికొత్త రికార్డుల దిశగా పయనించాలని కోరుకుంటున్నారు. కొన్ని రకాల ఫలితాలతో ప్రభాస్ కూడా హ్యాపీగా లేకపోవడంతో ఆదిపురుష్ వాటన్నటింటికి సరైన బదులిస్తుందని ధీమా వ్యక్తం అవుతోంది.

# రజిని సినిమాలో ఈ స్టార్ హీరో విలన్.?



ప్రస్తుతం కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తో ఓ భారీ మల్టీ స్టారర్ లాంటి సినిమా "జైలర్" చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి భారీ అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఇక ఈ సినిమా తర్వాత రజిని చేసే నెక్స్ట్ ప్రాజెక్ట్ పై అయితే సాలిడ్ బజ్ ఇప్పుడు ఉంది. మరి ఈ లైనప్ లో రజిని తన కెరీర్ 170వ సినిమాని అయితే దర్శకుడు టి జి జ్ఞానవవేలు తో ప్లాన్ చేస్తుండగా ఈ సినిమా పై ఇప్పుడు ఇంట్రెస్టింగ్ టాక్ వినిపిస్తుంది. మరి ఈ చిత్రంలో అయితే విలన్ గా ప్రముఖ స్టార్ హీరో విక్రమ్ ని అనుకుంటున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ఈ అప్రోచ్ పై చియాన్ సున్నితంగానే వద్దని చెప్పాడట కానీ దర్శకుడు మాత్రం ఆ పాత్రకి విక్రమ్ అయితేనే న్యాయం చేయగలడు అని అనుకుంటున్నారట. దీనితో మళ్లీ విక్రమ్ తో ఈ సినిమా కోసం చర్చలు కొనసాగుతున్నట్టుగా తెలుస్తుంది. మరి ఈ క్రేజీ కాంబినేషన్ సెట్ అవుతుందో లేదో చూడాలి.

# శ్రద్ధా దాస్ అందాల విస్ఫోటనం..!




శ్రద్ధాదాస్ ని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోయిన్ అవ్వాలనే ఆశతో ఆమె ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ ఆ ఆశలు నెరవేరలేదు. చెప్పుకోవడానికి చాలా సినిమాలే చేసినా ఏదీ పెద్దగా ప్రాధాన్యత ఉన్న పాత్ర కాదు. ముఖ్యంగా సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలు చేసింది.అలా అని ఆమెకు అందం కొదవా అంటే కాదు. అందం మొత్తం పోగేసినట్లుగా ఉంటుంది. మంచి ఎత్తు మంచి ఫిజిక్ అందాల ఆరబోత విషయంలో ఎలాంటి అభ్యంతరాలు పెట్టదు. కానీ అదృష్టం కలిసిరాక హీరోయిన్ గా ఎదగలేకపోయింది.అయితేనేం ప్రస్తుతం బుల్లితెరపై సందడి చేస్తోంది. అంతేనా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు అందాలు ఆరబోస్తూ స్టైలిష్ ఫోటోలు షేర్ చేయడంలో ముందుంటుంది. ఆమె ఫోటోలకు నెటిజన్లు ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా ఆమె మరోసారి అందాలను నెట్టింట ఆరబోశారు.ప్రేక్షకాదరణ పొందిన పాపులర్ రియాలిటీ డాన్స్ షో 'ఢీ'కి లేడీ జడ్జిగా వ్యవహరిస్తున్న శ్రద్ధా అక్కడ కూడా తన క్లీవేజ్ లుక్స్ తో ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా ఆమె గోల్డ్ రంగు డ్రెస్ లో అదరగొట్టారు. సోఫాలో కూర్చొని తన ముందర అందాలను ఎరగా వేసి ఆమె ఇచ్చిన ఫోజులకు కుర్రాళ్లకు ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి.అంతేకాదు అదే డ్రెస్ లో కొన్ని బ్యాంక్ ఫోజులతోనూ టెంప్ట్ చేస్తోంది. బ్యాక్ డీప్ నెక్ తో ఉన్న ఈ డ్రెస్ లో శ్రద్ధా చాలా అందంగా కనిపిస్తోంది. ఆమె ఫోటోలకు ప్రస్తుతం లైకుల వర్షం కురుస్తోంది. వారెవ్వా ఏం అందం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సమ్మర్ హీట్ కంటే ఎక్కువ హీటెక్కిస్తోంది నీ అందం అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ అందాల విస్ఫోటన్ తట్టుకోవడం మా వల్ల కావడం లేదని కుర్రాళ్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా శ్రద్ధా దాస్ 'సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం' సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ సినిమాలో ఆమె అందానికి అందరూ ఆకర్షితులయ్యారు. ఆ సినిమాలో ఆమె బోల్డ్ గా కనిపించగా అప్పటి నుంచి ఆమెకు బోల్డ్ ఛాన్స్ లే వచ్చాయి. ఆర్య2 డార్లింగ్ గుంటూరు టాకీస్ ఏక్ మినీ కథ వంటి సినిమాలతో ఆకట్టుకుంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com